PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామకృష్ణారెడ్డి

దీపప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సమాజం

సంపుటి : 76 సంచిక :35 2.9.2005 శుక్రవారం 12పేజీలు విడిపత్రి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో , అన్ని హంగులతో బాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines


ముఖ్యమంత్రి మునిసిపల్ ఎన్నికలను

రెఫరెండం అనడం సాహసమే!

రేపటి మునిసిపల్ ఎన్నికలు తన పరిపాలనకు రెఫరెండం అని స్పష్టంగా ప్రకటించి సాహసోపేతంగా వ్యవహరించాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి. ఇది వరకే ఒకసారి ఆయన ఆ మాట అన్నాడు. అది తొందర ప్రకటన అన్న వుద్దేశంతో, దాన్ని సవరించడానికి పిసిసి అధ్యక్షుడు కె కేశవరావు కొంతమేర ప్రయత్నం చేశారు కూడా. అయితే 30తేది ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి మరొకసారి అదే ప్రకటనను పునరుద్ఘాటించడంతో, రెఫరెండం అన్న అభిప్రాయమే ఖరారు చేసినట్లైంది.

సాహసోపేతమైన నిర్ణయం ఇది. ఎన్నికలలో ఓటింగ్ తీరు ఎట్లా వుంటుందో, ప్రజల అభిప్రాయాలు ఎంత త్వరితంగా మారిపోతాయో తెలియని వాడు కాదు రాజశేఖరరెడ్డి గారు. 1994 ఎన్నికలలో రాష్ట్రం యావత్తూ కాంగ్రెస్ పార్టీని చీకొట్టింది. కేవలం 26 మంది కాంగ్రెస్ వాదులు మాత్రమే ఎమ్మెల్యేలుగా గెలిచారు ఆ ఎన్నికలలో. కానీ సరిగ్గా ఒక్క ఏడాది తర్వాత జరిగిన మునిసిపల్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ గెల్చుకున్నది. ఆ తర్వాత మండల, జిప ఎన్నికలలో కూడా కాంగ్రెస్‌కు మంచి సంఖ్యలోనే స్థానాలు దక్కాయి. కానీ, 1999 ఎన్నికలు వచ్చేసరికి తిరిగి తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టారు ప్రజలు. ఆ పిమ్మట ఆయనకు తెలియని విషయం కాదు.

పైగా ఓటింగ్ తీరును ప్రభావితం చేసే అంశాలు ఈ ఒకటిన్నర ఏడాదిలో చాలానే జరిగాయి. కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు, వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు, చిన్నాభిన్నమైన శాంతి భద్రతల సమస్య, శృతిమించిన నక్సలైట్ల వివాదం, పరిపాలన అదుపుతప్పి పోయిందన్న అభిప్రాయం, కుంభకోణాలలో మునిగి తేలుతున్న మంత్రుల బండారాలు, ఆర్టీసి ఈ ఏడాదిన్నరలో. ఇవన్నీ రేపటి ఎన్నికలపై ప్రభావం చూపే అంశాలే. వీటి ప్రభావం ఎంత తక్కువగా అంచనా వేసినా, గత అసెంబ్లీ ఎన్నికల కంటే కాంగ్రెస్‌కు ఓట్లు తగ్గే సూచనలే తప్ప, పెరిగే అవకాశాలు లేవు. చరిత్రలో ఎప్పుడూ లేనంత అధికంగా సీట్లు, ఓట్లు వచ్చాయి కాంగ్రెస్ పార్టీకి మొన్నటి ఎన్నికలలో. ఇక ముందెప్పుడైనా అంతకంటే తగ్గడం తప్ప పెరిగే అవకాశమే లేదు. ఈ పరిస్థితులన్నీ తెలిసి కూడా తన పాలనకు మునిసిపల్ ఎన్నికలు రెఫరెండం అన్నాడంటే రాజశేఖరరెడ్డిలో గెలుపు పట్ల అంతటి ఆత్మవిశ్వాసం వుండి వుండాలి. అది ఆత్మవిశ్వాసమా లేక అతిశయమా అన్నది సమస్య.



కాంగ్రెస్ పార్టీలో జనాకర్షణ కల్గిన ఏకైక నేతను తానేనన్న అభిప్రాయం రాజశేఖరరెడ్డి గారిలో వుంది. తొమ్మిదేళ్ల చంద్రబాబు పాలనలో ప్రతిపక్ష నాయకుడిగా తాను నిర్వహించిన పాత్ర, జరిపిన పాదయాత్ర, బస్సుయాత్ర వంటివన్నీ జనంలో తన పట్ల ఆరాధనా భావం పెందాయన్నది ఆయన నమ్మకం. పార్టీకంటే తన ప్రభావం వల్లనే మొన్నటి ఎన్నికలలో గెలిచామన్న భ్రమ సైతం వుంది ఆయనలో. అందువల్లనే రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత కూడా సెక్రటరియేట్‌లో కూర్చొని పరిపాలనా వ్యవహారాలు చక్కబెట్టడం కంటే, రోజుకొక బాటపట్టి జనంలో తిరగడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. పల్లెబాట, నగరబాట, ప్రాజెక్టుల బాట వంటి పేర్లతో వారానికి కనీసం ఐదు రోజులు ఆయన రాష్ట్ర మంతటా కలియ తిరుగుతున్నారు. జనంతో మమేకం అవుతున్నారు. ఆ ప్రయత్నంలో వస్తున్న జన సంఖ్యను చూసి అదంతా తన బలం అని పొరపడుతున్నట్లుంది ముఖ్యమంత్రి. అధికారంలో వున్న నేతలు ఎప్పుడు సభలు పెట్టినా జనం వస్తారు. అధికారంలో వున్న వారు పర్యటనలకు ఉత్తుత్తి ఉపన్యాసాలు చేయడానికి రారు. పట్టాలో, రుణాలో, పథకాలో పంపకం చేస్తారు. వాటికోసం జనం వస్తారు. తమ సమస్యలు తీర్చే వాగ్దానాలు సంఘాల సభ్యులను తరలిస్తారు. ముఖ్యమంత్రి సభలకు వచ్చినంత మాత్రాన, ముఖ్యమంత్రి లేదా కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానంతో వచ్చిన వారని భ్రమ పడడం అమాయకత్వం. వారంతా ఎన్నికలలో తమకే ఓటు వేస్తారనుకోవడం వెర్రితనం.

ఈ పొరపాటు అంచనాలతోనే రాజశేఖరరెడ్డి గారు అంత ధీమాగా రెఫరెండం అనే సవాలు విసురుతున్నట్లు కన్పడుతున్నది. అంత కీలక ప్రకటన చేసే ముందు ఆయన పార్టీలోని సహచరులు, సీనియర్లు, ఎమ్మెల్యేలతో మాట మాత్రంగా మాట్లాడక పోవడం గమనార్హం. తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీలలో ముఖ్యమంత్రే సర్వాధికారి. కానీ కాంగ్రెస్ అట్లా కాదు. దానిలో ముఖ్యమంత్రి ఒక కీలక భాగస్వామే తప్ప, మొత్తం తానే కాదు. ఈ తేడా గమనించుకోలేక పోతే చాలా ఇబ్బందులు తప్పవు. రెఫరెండం సవాలు ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఒకవేళ రేపటి ఎన్నికలలో పార్టీ అధిక స్థానాలు కోల్పోవడం జరిగితే, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్న వత్తిడి ప్రతిపక్షాల నుంచి వస్తుంది. దాన్ని ఎదుర్కోవడం ఎట్లా అన్నది సమస్య. రాజీనామా చేయాలన్న నిర్ణయం ఏ చట్టంలో, లేదా రాజ్యాంగంలో లేదు. కానీ ఇంత దూరం సవాలు విసిరి మాట మారిస్తే

ఇంటలిజెన్స్ వైఫల్యంపై ముఖ్యమంత్రి ఆగ్రహం

మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌లో జరిగిన ఎమ్మెల్యే నరసిరెడ్డి హత్యా ఉదంతంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం పూర్తిగా వైఫల్యం చెందిందని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తున్నది. నరసిరెడ్డి కుమారుడు కాంట్రాక్టర్ల దగ్గర నుంచి డబ్బు దండుకోవడం; అందులో తమకు వాటా ఇవ్వమని నక్సలైట్లు అడగడం; ఆయన నిరాకరించడం; వారు చంపుతామని బెదరించడం వంటి వరుస పరిణామాలు జరుగుతున్నా ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టలేక పోయాయని; నరసిరెడ్డికి బెదరింపులు వచ్చిన తర్వాత కూడా ఆయన భద్రత గురించి పోలీసును హెచ్చరించడంలో ఇంటెలిజెన్స్ వర్గాలు వైఫల్యం కావడం వల్లనే నక్సలైట్లు అంత సులభంగా సామూహిక హత్యలకు పాల్పడగలిగారని అధికార యంత్రాంగం ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. దానితో ముఖ్యమంత్రి కూడా ఏకీభవించారు. దీనితో పాటుగా మూడు రోజుల క్రితం సెక్రటరియేట్‌లోకి ఎబివిపి కార్యకర్తలు సులభంగా చొచ్చుక రావడంపై కూడా ఇంటెలిజెన్స్ వర్గాలు ఎటువంటి ముందస్తు సమాచారం అందించలేక పోవడం పట్ల ముఖ్యమంత్రి చిరాకు పడుతున్నాడు. ఎబివిపి కార్యకర్తలు సెక్రటరియేట్ గేట్ ముందుకు వచ్చేటప్పటికి అక్కడ ఇద్దరంటే ఇద్దరు పోలీసులు వున్నారు. పందల సంఖ్యలో

కాదవ 7వ పేజీలో

క్వార్టర్లలో కన్పడని ఎమ్మెల్యేలు

నక్సల్స్ భయంతో తమ తమ నియోజక వర్గాలు, గ్రామాలు, పట్టణాలు వదిలి హైదరాబాదులో శాశ్వతంగా మకాం పెట్టిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఇక్కడా ధైర్యంగా నిద్రపోలేక పోతున్నారు. తమకు ప్రభుత్వం కేటాయించిన ఎమ్మెల్యే క్వార్టర్లు భద్రత రీత్యా సురక్షితం కాదు అన్న అనుమానమే అందుకు కారణం. హైదరాబాదులో రెండు చోట్ల ఎమ్మెల్యే క్వార్టర్లున్నాయి. వాటిలో, హిమాయత్ నగర్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్‌ను కొద్ది సంవత్సరాల క్రితమే ఆధునీకరించి, రెండు భూరి భవంతులు కట్టారు. అపార్ట్‌మెంటు తరహాలో కట్టిన ఆ క్వార్టర్లలో కొంతవరకు భద్రత వుంది. వెలుపలకు, లోపలకు ఒకటే దారి కాబట్టి అక్కడొక్క దగ్గర పోలీసు కాపు కాస్తే సులభంగా అవాంఛనీయ సంఘటనలు అరికట్టవచ్చు. కానీ ఆదర్శ నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ పరిస్థితి అది కాదు. సువిశాలమైన ఆ ప్రాంగణానికి కాపలా కాయడం అసాధ్యం. దానితో అక్కడ ఇల్లు కేటాయింప జేసుకున్న ఎమ్మెల్యేలు, రాత్రిపూట అక్కడ వుండడానికి భయపడుతున్నారు. కాపురం వుండేది ఆ క్వార్టర్లలోనే అయినప్పటికీ, చీకటి పడిన తర్వాత ఎవరికీ చెప్పాపెట్టకుండా తమకు తెలిసిన బంధువుల ఇళ్లకో, లేదా రహస్యంగా ఏర్పరుచుకున్న ప్రైవేటు బాడుగిళ్లకో వెళ్లిపోతున్నారు. తెల్లవారిన దాకా తిరిగి


కాదవ ఐవ పేజీలో

జరిగిన 2001 స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ చాలా ప్రాంతాలలో పరాజయ ప్రభావం రుచి చూడవలసి వచ్చింది. ఈ చరిత్ర కంతటికీ రాజశేఖరరెడ్డి గారు కూడా ఒక సాక్షి. అందువల్ల ఓటింగ్ తీరు ఎప్పుడు ఎట్లా మారుతుందో

సమ్మె వంటి విషయాలలో ప్రభుత్వ చేతకానితనం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాసేవ మర్చిపోయి ప్రజాధన దోపిడీలో మునిగి పోతున్నారన్న ప్రచారం, తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందన్న వార్తలు వంటి పరిణామాలు ఎన్నో సంభవించాయి

మాత్రం ప్రజలలో అటు ముఖ్యమంత్రి, ఇటు పార్టీ కూడా చులకన అవుతారు. ఆయన చేసిన తప్పుకు మొత్తం పార్టీని బలిపెట్టే పరిస్థితి ఎందుకు అన్నది కాంగ్రెస్ వాదుల వాదన. ఈ సవాలు ప్రకటన పట్ల

కాదవ ఐవ పేజీలో




ఇందిరాభవన్‌లో ఆగం చేస్తున్న ఆనం జయకుమార్‌రెడ్డి బృందం.

వివేకా వెర్రి చేష్టలతో గబ్బు పట్టిపోతున్న కాంగ్రెస్!

తన వేలుతో తన కన్ను పొడుచుకోవడం; తను కూర్చొన్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం మూర్ఖులు చేసే పని. ఆ మూర్ఖ లక్షణం నెల్లూరు జిల్లా కాంగ్రెస్ వాదులకు బాగా వంటబట్టినట్లుంది. మునిసిపల్ ఎన్నికలలో తమ పార్టీని సమూలంగా నాశనం చేయడానికి, కాంగ్రెస్ పేరు చెప్తే జనం ఛీ...ఛీ... అని చీదరించుకునేట్లు చేయడానికి ఎన్ని తప్పుడు మార్గాలున్నాయో – అన్నిటినీ అనుసరించి వెళ్తున్నారు. కనకపు సింహాసనం మీద కూర్చోండబెట్టినా తమ సహజ లక్షణాలు సజీవంగా వున్నాయన్న నిజాన్ని నిరూపించుకొంటున్నారు.

నిన్న (1తేది) ఉదయం, ఇందిరా భవన్‌లో జరిగిన వీభత్స సంఘటనలు – ఈ పరిస్థితికి అద్దం పట్టాయి. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వార్డు స్థాయి అభ్యర్థుల ఎంపికకు కమిటీ సమావేశం జరపడం అక్కడ చేయాల్సిన పని. అది ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి గారికి ఎంత మాత్రం ఇష్టం లేదు. తన అభీష్టం ప్రకారం అందరూ నడవాల్సిందే తప్ప, పార్టీ పద్ధతులు, గిద్దతులు అంటూ ఇతరులు వేలు పెట్టడం ఏమిటన్నది ఆయన వాదన. పార్టీ కంటే తాను గొప్పవాడినన్న అహంకారంతో తలెత్తిన సమస్య అది. రెండవసారి ఎమ్మెల్యేగా గెల్చినప్పటి నుంచి ఆయనలో ఆ జబ్బు బాగా ముదిరింది. విచక్షణా రాహిత్యమైన అధికారం చేతికి వచ్చిన ప్రతి రాజకీయ వాదికీ సహజంగా సంక్రమించే రోగం అది. కార్పొరేషన్‌లోని మొత్తం 50 వార్డులలోనూ తన అభ్యర్థులను నిలబెట్టుకోవాలన్నది వివేకానందరెడ్డి పంతం. ఎప్పుడే పార్టీ అధికారంలో వుంటే దానిలోకి వలస వెళ్లి; అధికారం పోగానే ప్లేటు ఫిరాయించే ఆయారాం – గయారాం సంస్కృతి వంటబట్టించుకొన్న కుటుంబం వారిది. జనతాపార్టీ, తెలుగుదేశం, రెడ్డి కాంగ్రెస్ వంటి పార్టీలెన్నో మారి, గత పది పన్నెండేళ్లుగా మాత్రమే కాంగ్రెస్‌లో కుదురుగా వుంటున్న ఘనతర చరిత్ర వారిది. అవసరం పడితే నాయకుల పాదాలను పవిత్రంగా పూజించడం; అది తీరగానే కాళ్లు పట్టి క్రిందకు లాగి పడేయడం ఆనం కుటుంబ విశిష్ట సంస్కృతి. నిన్నటి వరకు జనార్దనరెడ్డిని దేముడని కీర్తించిన వివేకానందరెడ్డికి ఇప్పుడాయన దయ్యం మాదిరి కన్పడుతున్నాడు. నిన్నటి వరకు పనబాక లక్ష్మి గారిని తమ జీపులో ఎక్కించుకొని ఎన్నికల ప్రచారానికి తీసుకెళ్లడానికి కూడా ఇష్టపడని వివేకానందరెడ్డి ఇప్పుడు ఆమె వంటి దేవత ఇలలో లేదని, ఆమె నాయకత్వంలో పనిచేయడం తన పూర్వ జన్మ సుకృతమని కీర్తనలు పాడుతున్నాడు.

అందరూ ఆయన వలె దిగజారలేరు కదా? ఆయన కంటే ముందు నుంచి కాంగ్రెస్‌లో నిలకడగా వున్నవారు; ఆయన కంటే అధికంగా పార్టీకి శుశ్రూష చేసిన వారు; ఆయన వలె పూటకొక నేతను మార్చకుండా నికరంగా ఒకరినే కనిపెట్టుకొని వున్న వారు నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో చాలామందే వున్నారు. వారు తన మనుషులు కారు కాబట్టి, వారికెవరికీ కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వరాదన్నది వివేకానందరెడ్డి మంకు పట్టు. తనకు గులాంగిరి చేయని వారెవ్వరూ కాంగ్రెస్‌లో వుండకూడదన్నది ఆయన పట్టుదల.



ఇందిరాభవన్‌లో జరిగిన గొడవలో తోక్కం చేసుకొంటున్న పోలీసులు.

కల్పించారు. వీరి అల్లరికి ప్రతిగా, వివేకా వద్ద టిక్కెట్ పొందలేమన్న భీతితో తమంతట తాముగా ప్రయత్నాలు చేసుకొంటున్న అభ్యర్థిత్వ ఆశావహులు కూడా ఒక గుంపుగా ఏర్పడి ఆగం చేశారు. వీరితో పాటుగా వారూ గొంతు దించుకున్నారు. వీరు నెడితే వారూ నెట్టారు. దానితో ఇందిరా భవన్ చేపల మార్కెట్ కంటే హీనంగా తయారైంది. కాంగ్రెస్ పార్టీ గబ్బుపట్టి పోయింది.

ఇంత అల్లరి చేసినా తీరా సమావేశం జరపాల్సిన సమయం దగ్గర పడేటప్పటికి ఆనం అనుచరులు ఒక్కరు కూడా లేకుండా ముఖం చాటేసి వెళ్లిపోయారు. వివేకానందరెడ్డి అంతకు ముందే తన వారికి కనుసైగ చేసి, సైగ్గా కారెక్కేశాడు. సమావేశం అంటూ జరిపితే అందులో మెజారిటీ సభ్యులు నేదురుమల్లి జనార్దన రెడ్డి వర్గీయులు కావడంతో తమ మాట చెల్లుబాటు కాకుండా పోతుందని భయపడి ఇందిరా భవన్ నుంచి చెప్పాపెట్టకుండానే వెళ్లిపోయారు. అంత వరకు వచ్చిన దరఖాస్తులను కూడా తమ వెంట తీసుకవెళ్లారు. దానితో జిల్లా మంత్రి రాజ్యలక్ష్మి గారు, పిసిసి పరిశీలకుడు రామ భూపాల్‌చౌదరి తదితరులు, దరఖాస్తులు లేకుండా సమావేశం జరిపి సుఖం లేదన్న ఉద్దేశంతో, సమావేశాన్ని రద్దు చేసి వెళ్లిపోయారు. అయితే, క్రింద పడ్డా పై చెయ్యి తమది అన్పించుకోవడానికి ఈ రోజు (2తేది) మరొక ప్రయత్నం జరిగింది. తొలుత పిసిసి నియమించిన పరిశీలకుడు బాజి గోవర్ధన్‌ను అత్యవసరంగా హైదరాబాద్ నుంచి మద్రాసు మీదుగా విమానంలో రప్పించి, తమ ఆధ్వర్యంలో సమావేశం జరిపి, వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించినట్లు, అందులో గెలుపు అవకాశం వున్న వారిని ఎంపిక చేసినట్లు ఒక నాటకం ఆడాలని చూశారు. అయితే అది కూడా వికటించింది. నగరంలోనే వుండిన ఆదాల ప్రభాకరరెడ్డి ఈ ప్రహసనానికి తాను రానని నిర్మొగమాటంగా చెప్పేశాడు. సమావేశం నిన్న జరగాల్సినప్పుడు, చెప్పకుండా గైర్హాజరై, దరఖాస్తులను ఎత్తుకపోయి పార్టీ పరువు తీసి; ఇప్పుడు మళ్లీ సమావేశం అనడం పిల్లల ఆట వలె వుందని; తాను అందులో భాగస్వామిని కాదలచడం లేదని స్పష్టంగా చెప్పేశాడట. జిల్లా మంత్రి, కేంద్ర మంత్రులిద్దరూ నెల్లూరులో లేరు. ఎవరూ లేకుండా అస్మదీయులైన ఎమ్మెల్యేలతో మాత్రమే సమావేశం జరిపితే పిసిసి పెద్దలు తనను చీవాట్లు పెడతారని భయపడిన బాజి గోవర్ధన్ నెల్లూరు వరకు వచ్చి కూడా ఏమీ చేయకుండానే తిరుగు విమానం ఎక్కేశాడు.

దానితో వివేకానందరెడ్డి హతాసుడై పోయాడు. ఆయన అంచనాలు తల క్రిందులైనాయి.

ఇప్పుడు వార్డు సభ్యుల ఎంపిక రంగం హైదరాబాదుకు మారింది. పిసిసి అధ్యక్షుడు కె కేశవరావు, పిసిసి సీనియర్ సభ్యులతో మరొక కొత్త కమిటీ వేసి, దాని ఆధ్వర్యంలో ఎంపిక తంతు జరిపిస్తాడని చెప్పున్నారు. అభ్యర్థులు నామినేషన్‌తో పాటుగా సమర్పించవలసిన బిఫారం కూడా చివరి రోజు ఆయనే ఇస్తాడట.

మొత్తం మీద ఈ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ గబ్బుపట్టి పోయింది. మొత్తం సీట్లు తానే కబళించాలని వివేకానందరెడ్డి చేసిన దుష్ప్రయత్నం ఇంత రాద్ధాంతానికి దారి తీసింది. తన అహంకారం వల్ల, తన శృతిమించిన స్వార్థం వల్ల పార్టీకి ఎంత నష్టం జరుగుతున్నదీ వివేకానందరెడ్డి అర్థం చేసుకోవడం లేదు. రేపటి ఫలితాలలో ప్రజలే ఆయనకు అది బాగా అర్థమయ్యేటట్లు చెప్తారనుకుంటాము.

పనబాక పెద్దరికం

నెల్లూరు కార్పొరేషన్ డివిజన్ అభ్యర్థుల ఎంపికకు ఇంత ఆగం జరుగుతుంటే కేంద్రమంత్రి, మన ఎమ్మీ శ్రీమతి



పనబాక లక్ష్మి మాత్రం ఎక్కడో దూరంగా ఢిల్లీలో వుండిపోయారు. నిన్నమొన్నటి వరకు ఆమె రాజకీయ తీరుకు దీనికి చాలా తేడా. కమిటీ సమావేశానికి రాకపోవడమే కాదు, తన వర్గానికి చెందిన వారికి టిక్కెట్లు ఇప్పించే ప్రయత్నం కూడా ఇంతవరకు చేయలేదామె. నిన్న, ఈ రోజు నడిచిన కమిటీ సమావేశ ప్రహసనంలో ఆమెను కూడా భాగస్వామిని చేయాలని వివేకానందరెడ్డి ఎంత ప్రయత్నించినా, ఢిల్లీ వదలి రాలేదట ఆమె. నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల రచ్చకు తాను దూరంగా వుండాలనుకుంటున్నానని; గూడూరులో మాత్రం తనను నమ్ముకున్న వారు నలుగురైదుగురికి టిక్కెట్లు ఇస్తే చాలునని చెప్పినట్లు వినికిడి. అయితే ఈ వైరాగ్యం కొసవరకు వుంటుందా లేక రేపటి నుంచి హైదరాబాదులో పిసిసి అధ్యక్షుడి ముందు నడవనున్న టిక్కెట్ల పంచాయతీలో ఆనం సోదరుల సహాయానికి వస్తారా అన్నది వేచి చూస్తే కానీ తెలియదు. అయితే ఆమె నాయకత్వం క్రింద పనిచేస్తామని తాము బహిరంగంగా ప్రకటనలు చేసినప్పటికీ, అవసర సమయంలో తమకు అండగా నిలవకుండా ఢిల్లీలో వుండిపోవడం అన్యాయమని వివేకానందరెడ్డి ఆక్రోశిస్తున్నాడు.



దరఖాస్తులు నగర కమిటీ అధ్యక్షుడు పట్టుకెళ్లడంతో ఆలోచనలో పడ్డ ఎన్నికల కమిటీ సభ్యులు.

తెలుగుదేశంలో ఉత్సాహం

తమలో తాము కలహించుకుంటూ, ప్రజల చేత కొట్టించుకుంటూ కాంగ్రెస్ వాదులు కాలక్షేపం చేస్తుంటే తెలుగుదేశం ఎన్నికల నిర్వాహకుడు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మాత్రం గుట్టు చప్పుడు కాకుండా తన పార్టీని సర్వ సన్నద్ధం చేసుకుంటున్నాడు. నెల్లూరు కార్పొరేషన్‌లో

తరువాయి పేజీలో

వాచాలత్వం విషతుల్యం

ప్రత్యేక తెలంగాణా నినాదం ఇక తెరమరుగు అని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన ప్రకటన ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కూడా తీవ్రమైన రాజకీయ సంక్షోభం సృష్టించే సూచనలు కన్పిస్తున్నాయి. జాతీయ భద్రతా మండలి సమావేశంలో చిన్న రాష్ట్రాల విషయమై మాట్లాడుతూ ఈ వ్యాఖ్య చేశారాయన. నిజానికి తెలంగాణా ప్రస్తావన తేవడానికి అది సందర్భం కాదు, సమయమూ కాదు. తెలంగాణా అంశంపై తానేమి మాట్లాడినా, అది కేంద్రంలోని యుపిఏ కూటమిలో భాగస్వాములుగా వున్న టిఆర్ఎస్ నేతల మనసు నొప్పిస్తుందన్న వాస్తవం రాజశేఖరరెడ్డి మర్చిపోయే అవకాశం లేదు. టిఆర్ఎస్‌తో విరోధం తమకు ఇష్టం లేదని; వారితో కలిసి సర్దుక పోవాలని సరిగ్గా ఒక్క నెల క్రితమే సోనియాగాంధీతో సహా, ఢిల్లీ పెద్దలంతా ఆయనకు నచ్చచెప్పారు. అందుకోసం ఆయన్ను ఢిల్లీకి పిలిపించి, టిఆర్ఎస్ అగ్రనేత కెసిఆర్‌తో సమావేశ పరిచి, ఒడంబడిక కూడా కుదిర్చారు. తెలంగాణాపై ఎవరూ ఎటువంటి రాజకీయ ప్రయత్నాలు చేయకూడదు అన్నది ఆ ఒడంబడిక సారాంశం. దాన్ని ప్రక్కన పెట్టి సమయం, సందర్భం లేకుండా ఆయన తెలంగాణా కోరికను అంతగా తీసి ప్రక్కన పారేయడంలో ఆయన ఉద్దేశం ఏమిటో అటు ఢిల్లీ పెద్దలకు, ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతలకు కూడా అర్థం కావడం లేదు. ఏదైనా నిర్థిష్ట లక్ష్యం మనసులో పెట్టుకుని మాట్లాడారా లేక యథాలాపంగా వ్యాఖ్యానించారా అన్నది కూడా స్పష్టం కావడం లేదు.

ప్రత్యేక తెలంగాణా విషయంలో రాజశేఖరరెడ్డి గారికి నిర్థిష్ట లక్ష్యం వుండవలసిన అవసరం లేదు. రాష్ట్ర విభజన అంత సులభంగా జరగలేదని; రెండవ ఎస్సార్సీ తప్ప అందుకు మరే దగ్గర దారే లేదని; మిత్ర పక్షాలలో కీలకమైన వామపక్షాలు అందుకు విముఖంగా వున్నాయని; వారు ఒప్పుకుంటే తప్ప పార్లమెంటులో ఏ బిల్లు కూడా ఆమోదం కాదనిన ఇవన్నీ తెలిసే కెసిఆర్ కూడా ఈ మూడేళ్లు ఏదో ఒక రకంగా కాలక్షేపం చేయడానికి నిర్ణయించుకుని వున్నాడని రాజశేఖరరెడ్డి గారికి బాగా తెలుసు. తెలిసి కూడా ఆయన మరొకసారి ఈ వివాదాన్ని రేకెత్తించడం కేవలం వాచాలత్వం వల్లనే అనేది స్పష్టం. చిన్న రాష్ట్రాల విషయం చర్చకు వచ్చింది కాబట్టి, తెలంగాణా మీద తనకున్న అభిప్రాయాన్ని బయట పెట్టడం తప్ప దానివల్ల వచ్చే రాజకీయ విపరిణామాలు ఆయన పట్టించుకున్నట్లు కన్పడడం లేదు. ముఖ్యమంత్రి వంటి బాధ్యతాయుతమైన పదవిలో వున్నవాడు, రాజకీయాలకు అతీతంగా జరిగే జాతీయ భద్రతా మండలి వంటి కీలక సమావేశంలో ఇటువంటి వాచాలత్వం ప్రదర్శించడం దురదృష్టకరం.

ఆయన ప్రకటన వల్ల కేంద్రంలో అప్పుడే రాజకీయ ప్రకంపనలు మొదలైనాయి. టిఆర్ఎస్ నేతలు దీనిపై తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. బహుశా వారు యుపిఏ ప్రభుత్వం నుంచి వైదొలగినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వం బలహీన పడుతుంది. టిఆర్ఎస్‌కు వున్నవి కేవలం ఐదు ఎమ్పీ స్థానాలు మాత్రమే అయినప్పటికీ, ఒకసారి చెరువుకు చిల్లు పడితే అది గండిగా మారడానికి పెద్ద సమయం పట్టకపోవచ్చు. తతిమా మిత్రపక్షాలు దానిపట్ల ఎట్లా స్పందిస్తాయో తెలియదు. శరద్‌పవార్ వంటి వారు ఇప్పటికే టిఆర్ఎస్ పట్ల తమ సానుభూతి వ్యక్తం చేసి వున్నారు. మరొక ప్రక్క వామపక్షాలు తృతీయ ఫ్రంట్ గురించి మాట్లాడుతున్నాయి. యుపిఏలోని కొన్ని చిల్లరమల్లర పార్టీలు ఆ కొత్త ఫ్రంట్ పట్ల మొగ్గు చూపుతున్నట్లు వార్తలొస్తున్నాయి. కేంద్రంలోని సంకీర్ణ రాజకీయాలు ఇంత సున్నితంగా, పగిలే గాజు బొమ్మ వలె తయారై వున్నప్పుడు రాజశేఖరరెడ్డి ఇంతటి కీలక అంశంపై అంత తేలికగా వ్యాఖ్యానాలు చేయడం ఏ పరిణామాలకు దారితీస్తుందో ఊహించడం కష్టం.

రాజకీయాలు ప్రక్కన పెట్టి చూసినా, తెలంగాణా అన్నది మూడున్నర కోట్ల ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. బయటపడినా పడక పోయినా, టిఆర్ఎస్ వంటి పార్టీల పట్ల ఆదరణ చూపినా చూపక పోయినా తెలంగాణా ప్రజలలో ప్రత్యేక రాష్ట్రం గురించిన చర్చ మాత్రం నడుస్తున్నది. అన్ని కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బ తీసేటట్లు, గాయపరిచేటట్లు మాట్లాడడం ఎవరికీ మంచిది కాదు. ఇటువంటి చులకన ప్రాయపు మాటలు, వ్యాఖ్యలు సున్నితమైన అంశాలలో ఎంత తీవ్రమైన వుద్వేగాన్ని, ఉద్రిక్తతను రెచ్చగొడుతాయో చరిత్ర తెలిసిన వారికి మాత్రమే అర్థం అవుతుంది.

ఏది ఏమైనా, రాజశేఖరరెడ్డి ఆ సమావేశంలో ఆ వ్యాఖ్యలు చేయడం మాత్రం సూటికి సూరుపాళ్లు తప్పు. వాచాలత్వం ఎంత విషతుల్యమో అర్థం చేసుకోలేని వారు ముఖ్యమంత్రి వంటి బాధ్యతాయుతమైన పదవులకు తగని వారౌతారు. ఇప్పటికైనా ఆయన తాను నిర్వహించే పదవి బాధ్యతలు, విలువ, హుందాతనాలను పరిగణనలోకి తీసుకుని మాటలు తూలడం మానుకోవడం అందరికీ మంచిది.

జమీన్‌రైతు
2-9-1955
పేజీలు: 8 వెల:0-2-0

దొంగ టాక్సీలు

నెల్లూళ్లో దొంగ టాక్సీలు 30 దాకా వున్నవి. అంటే వన్నులు గట్టకుండా సి.సర్టిఫికేట్లు, స్వంతదారుల క్రింద వుంచి, దొంగతనముగా టాక్సీలు క్రింద వుపయోగిస్తూ ప్రభుత్వానికి రావలసిన షుమారు రు.3,600లు పన్నును యెగ బెదుతున్నారన్న మాట.

సి.సర్టిఫికేటు తమ పేర వుంచుకొని యిలాంటి దొంగ వ్యాపారానికి మద్దతు నిచ్చే పెద్దలు గూడా నిందార్హులే. ఒక సి.సర్టిఫికేటు మద్రాసు పోలీసు యిన్స్పెక్టర్ జనరల్ రాజరత్నం మొదలియార్ గారి పేర వున్నదట. యిదేం కుంభ కోణమో అర్థం గావడం లేదు.

ఈ విషయం సర్కిల్, డిఎస్పీ గారలు సబ్ యిన్స్పెక్టర్ జార్జి గారికి వప్పగిస్తే ఈ దొంగ వ్యాపారం గుట్టు సట్టు తేలుస్తాడనుకొంటాము. రాఘవయ్య గారు చాలా కాలంగా ఈ విషయంలో శ్రమిస్తున్నా పోలీసు కలిసి రాక పోతే యేం చేయగలడు చెప్పండి.

వీళ్లకెవరో ఒక పోలీసు అదృశ్య వ్యక్తి మద్దతు వున్నట్లు ఒక పదంతి. అదేమిటో గూడా చూసుకోండి.

రసాయనిక పరీక్షలు

కొన్ని పోలీసు కేసుల్లో రక్తం, జీర్ణ కోశ పదార్థాలు పరీక్షార్థం పైకి పంపుతుంటారు. అవి వెంటనే పోలీసుకు అందితే తక్షణ చర్యకు అవకాశం వుంటుంది. ఆలస్యమైతే ఉదాసీనం కొతుంది.

50 ఏళ్ల క్రితం

తేదీన పత్తి బెన్ని అనే వ్యక్తి తాగినాడని ఆస్పత్రికి పంపగా అతని రక్తం కెమికల్ పరీక్షకు పంపినారని, యింతవరకు తిరిగి రాలేదని, అందువల్ల డాక్టర్ అభిప్రాయం యింతవరకు యివ్వలేదని తెలుస్తుంది. ఒక చిన్న త్రాగుడు కేసులో ఒక సంవత్సరమైనా డాక్టరు అభిప్రాయం పోలీసుకు అందలేదంటే యిది ఎంత ఘోరమైన విషయమో గమనించండి. యింకొక సాధ్యం గూడా 31-5-55తేదీన నెల్లూరు డైకస్‌రోడ్డు గలాటా సందర్భంలో గాయపడ్డ వ్యక్తి ఆస్పత్రి నుంచి గాయాలు మాని యిల్లు జేరాడు గాని, మూడు మాసాలైనా గాయాలకు గూర్చిన సర్టిఫికేటు ఆస్పత్రి నుంచి బైటకు రాలేదట. ఇకనైనా యిలాంటి ఆలస్యాలు జరగకుండా చూడడం వైద్య శాఖాధికారి కర్తవ్యం.

పెన్నలో స్త్రీని రక్షించుట

28-8-55తేది వుదయం రంగనాయకుల పేట కంటి నరసమ్మ సన్నిధి రేవులో ముఖ ప్రక్షాళనానికో, స్నానానికో వెళ్లి కాలుజారి యేట్లో కొట్టుకొని పోయి జాఫర్ సాహెబ్ కాలువలో తేలింది. సంతపేట పోలీసు 117, 2201 నెంబర్ల కానిస్టేబిళ్ల కాలువలో దూకి ఆమెను బైటకు తీసి ప్రథమ చికిత్స జేసి ఆస్పత్రిలో చేర్చారు. ఆమె ఇప్పుడు కోలుకొని ఆ యిద్దరి పుణ్యాన బ్రతికి బైటబడ్డది.

ఆ యిద్దరు కానిస్టేబిళ్లను డిపార్ట్‌మెంటల్ గాను నరసమ్మ కుటుంబం వారు పోలీసుశాఖ ద్వారా వ్యక్తిత్వం గాను బహుకరించడం వుచితం, ప్రోత్సాహకరం.

ఆ కానిస్టేబిల్సును మేము కూడా అభినందిస్తున్నాం.

తరువ 10వ పేజీలో

బాబూ! నీ పాలన మరిచితివా?

15 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, దాని మిత్రపక్షమైన బిజెపి చిత్తుగా ఓటమి పాలయ్యాయి. తొమ్మిదేళ్లపాటు ఏకధాటిగా నియంతృత్వంగా పరిపాలన చేసిన నారా చంద్రబాబు నాయుడే తెలుగుదేశం పార్టీ ఓటమికి ప్రధాన కారకుడు. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అనేవిధంగా ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి కోల్పోయిన తర్వాత అది భరించలేక సహన శీలత్వాన్ని పూర్తిగా కోల్పోయాడు. నెల్లూరు జిల్లాలో ఇటీవల జరిపిన పర్యటనలో కాంగ్రెస్ పార్టీ పాలనలో సవాలక్ష లొసుగులున్నాయని ఆరోపించారు. తొమ్మిదేళ్ల పాటు ఏకఛత్రాధిపత్యం పరిపాలన సాగించి ఎంతమాత్రం అభివృద్ధి చేయలేని చంద్రబాబు ఏడాదిన్నర పరిపాలనలోనే కొంపలారి పోయినట్లు అడ్డగోలు ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబో ఆలోచించుకోవాలి.

కోవూరు పి.సుబ్రహ్మణ్యం

నిరుద్యోగ భూతం

కష్టించి పనిచేయగల శక్తి యువతకే వుంటుంది. కానీ ఆ యువత ఇప్పుడు నిరుద్యోగం అనే విషపు కోరల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతోంది. తగిన అర్హత వుండి కూడా ఉపాధి లేని ఆ యువతను చూసి ప్రభుత్వం విచారం వ్యక్తం చేయటమే తప్ప మరేమీ చేయలేక పోతున్నది. ఉపాధి లేని వారిలో 30శాతం మంది స్వయం ఉపాధిలో రాణిస్తున్నప్పటికీ, దీనిలోనూ కొందరు సరైన అవగాహన, అనుభవం లేని కారణంగా విపరీతంగా నష్టపోయి తిరిగి నిరుద్యోగులుగా మారుతున్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం విడుదలవుతున్న కోట్లాది రూపాయలను నాయకులు, అధికారులు, బకాసురుల వలే కాజేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం ప్రవర్తిస్తుంది. వినుగు చెందుతున్న నిరుద్యోగులు తమ అవసరాలను తీర్చుకోను, వేరే గత్యంతరం లేక దిక్కుతోచని పరిస్థితుల్లో దొంగలుగా, రౌడీషీటర్లుగా అవతారమెత్తుతున్నారు. ఒక దేశం అభివృద్ధి చెందాలన్నా లేదా నశించి పోవాలన్నా దానిలో ప్రముఖ పాత్ర వహించేది ఆ దేశ యువతే అన్న నిజాన్ని ప్రభుత్వం ఏనాడైతే తెలుసుకుంటుందో ఆనాడే ఈ సమస్యకు పరిష్కారం లభించగలదు. రాబోయే తరంలోనైనా, ఈ సమస్యను అధిగమించడానికి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు, లఘు పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కులవృత్తులు, వృత్తి విద్యా కోర్సులను పాఠశాల స్థాయి నుంచే అమలు పర్చాలి.

బుచ్చిరెడ్డిపాళెం షేక్ రసూల్

మళ్లీ మొదటికొచ్చారు

రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 17న మావోయిస్టులను, వీరికి చేదోడువాదోడుగా వుంటున్న ఏడు అనుబంధ సంస్థ

జనవాణి

లను నిషేధించినట్టుగా ప్రకటించింది. మావోయిస్టులను పోలీసులు తీసుకెళ్లి చెట్టుకు కట్టి తుపాకితో కాల్చి చంపి అతడు ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడని ప్రకటించడం అన్యాయమని మావోయిస్టులంటే... దానికి ప్రతీకారంగా ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చేయడం ప్రజా ప్రతినిధులను మావోయిస్టులు చంపడం దారుణం, చట్ట వ్యతిరేకమని పోలీసులు, ప్రభుత్వం అంటోంది. తప్పుడు పనులు చేసే వ్యక్తుల్ని ప్రభుత్వం శిక్షించడం లేదు కాబట్టే మేం ఆ వ్యక్తిని శిక్షిస్తున్నాం. సామాజిక న్యాయం ప్రజలకు అందిస్తున్నామని మావోయిస్టులు అంటున్నారు. చట్టం ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని ప్రభుత్వం మాట. తమ అనుచరులను పోలీసులు తీసుకెళ్లి హత్య చేసి శవాలను ఎక్కడో వదేసి ఎన్‌కౌంటర్ కథలు చెప్పున్నారని మావోయిస్టుల ఆరోపణ. ఏది నిజమో... ఏది అబద్ధమో పోలీసులు, మావోయిస్టులకే తెలియాలి. ప్రభుత్వం, మావోయిస్టులు కాల్పులు విరమించి శాంతి చర్చలు జరిపి ఒక మెట్టు దిగి రాష్ట్రంలో హింసను రూపుమాపి గ్రామీణ ప్రాంతాల్లో శాంతిని పునస్థాపించాలి.

నెల్లూరు పి.సుధీర్

ఏమిటీ పాలన?

భారత జాతి వెయ్యేళ్ల బానిసత్వం అనుభవించిన తర్వాత అర్ధ శతాబ్ది క్రితం స్వాతంత్ర్యం పొందినా, పరిపాలనా సౌఖ్యం పూర్తిగా కలగలేదు. ప్రజలకు అనుభవం, అవగాహన ఏర్పడలేదు. వ్యవస్థను మళ్లీ మళ్లీ మార్చడానికే ఎన్నెన్నో ప్రయోగాలు చేస్తున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు పరిపాలన అనుసంధానింపబడలేదు. పౌరుడు పంచాయతీ సభ్యుల్ని, అధ్యక్షున్ని... పార్లమెంటు సభ్యుల్ని ప్రత్యక్షంగా ఎన్నుకున్నా ఏ ఒక్క ప్రతినిధిని ఓటరు ప్రశ్నించటం లేదు. ప్రతినిధులు జవాబుదారులు కావడం లేదు. గ్రామసభ, జన్మభూమి, ప్రజాపథం జరిగినా ఒరిగేదేమీ లేదు. అసెంబ్లీ, పార్లమెంటులు కాకిగోలతోనే ముగుస్తున్నాయి. ఏలేరు, భోపోర్సులే గాలికి నీటికి కొట్టుకు పోతున్నవి. కార్య నిర్వాహకులంతా 'పులి రాజు'లే అవుతున్నారు. సామాన్య కార్యకర్తల నుంచి పార్లమెంటు లీడర్ల వరకూ అంతా గోడ మీది పిల్లులే. కాబట్టి పౌరులకు స్థానిక ప్రతినిధిని ఎన్నుకొనడానికి 'ఒక్క ఓటు' చాలు. నాయకుల చేతుల్లో పౌరులు కీలుబొమ్మలై ఆడకుండా రాజకీయ చైతన్యం పొంది విచక్షణ, అవగాహన పెంచుకోగలరు. ఆపై స్థాయిల్లో పీర మిడ్‌లా పరోక్ష ఎన్నికలే పరిపాలనకు, స్వాతంత్ర్యానికి, గణతంత్రానికి, ప్రజలకు, దేశానికీ ఎంతో మేలు.

నెల్లూరు డి.సులోచన

అన్యాయం

గత వారం 'జమీన్‌రైతు'లో 'కుర్చీ దొరకని సుజాతారావు' అనే శీర్షికతో

తరువ 10వ పేజీలో

నెల్లూరు సంగతులు

మోగింది ఎన్నికల గంట

కార్పొరేషన్, మునిసిపల్ ఎన్నికల గంట మోగడంతో నెల్లూరు, గూడూరు, కావలిలలో వాతావరణం వేడెక్కింది. నామినేషన్ల పర్వం కూడా 1తేది మొదలయ్యింది. 5తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 6తేది పరిశీలన, 9తేది మధ్యాహ్నం 3గంటలు ఉపసంహరణకు తుది గడువు. ఎన్నికల ప్రచారం 22తేది సాయంత్రం 5గంటలకు ముగించాలి. ఎన్నికలు 24తేది జరుగుతాయి. రీపోలింగ్ అవసరమైతే 25తేది జరిపి 26తేది ఓట్లను లెక్కిస్తారు.

పార్టీల్లో కల కలం

మేయర్, డిప్యూటీ మేయర్, ఛేర్మన్, వైస్ ఛేర్మన్లను 30తేది ఎన్నుకోవడంతో కొత్త పాలక వర్గాలు కొలువు దీరుతాయి.

ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతోనే ఎన్నికల నిబంధనావళి అమలులోకి వచ్చేసింది. ఎన్నికలు పట్టణాలు, నగరాల్లో జరుగుతున్నా నిబంధనావళి మాత్రం జిల్లా మొత్తం వర్తిస్తుంది. ప్రజాప్రతినిధులెవరూ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనకూడదు. అదీ, ఇదీ చేస్తామని వాగ్దానాలు చేయరాదు. ఒక పార్టీ వారిని మరొకరు వ్యక్తిగతంగా దూషించకూడదు. కుల,

కొరవ 11వ పేజీలో

రౌడీలకు పోలీస్ వార్నింగ్

నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతుండడంతో పోలీసులు, రౌడీషీటర్లను బైండోవర్ చేసుకొనే కార్యక్రమం మొదలెట్టారు. నగరంలోని ఆరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 187 మంది రౌడీషీటర్లున్నారు. వీరిలో ఇద్దరు కొమ్ములు తిరిగిన వ్యక్తులు. మరో 40 మంది నగరంలోని కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి నాయకుల ప్రధాన అనుచరులుగా పనిచేస్తున్నారు. ఎన్నికల్లో వీరివల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం వుండడంతో వీరు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలన్నది

ఎన్నికల నేపథ్యం

ఎస్పీ ఆలోచన. ప్రతి రౌడీషీటరును ఆర్డీఓ ముందు హాజరు పరుస్తారు. ఆ తర్వాత రోజు నుంచి రౌడీషీటర్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సంతకం చేసి రావాలని డిజిపి కార్యాలయం నుంచి ఎస్పీ కార్యాలయానికి వుత్తర్వులందాయి. రౌడీషీటర్లు, నేరచరితులు ఎన్నికల ప్రచారానికి అవసరం కాబట్టి కొందరు ప్రజా ప్రతినిధులు వీరిని చూసీ చూడనట్లు వదలమని నగర ఎస్ఐలకు ఫోన్లు చేసి చెబుతున్నట్లు తెలిసింది. రౌడీషీటర్లను అదుపులో తీసుకోను ప్రతి పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు కానిస్టేబుళ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. రౌడీషీట్ లేకున్నా ఏ వ్యక్తి వల్లనైనా ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని భావిస్తే అలాంటి వారిని అదుపులోకి తీసుకోవచ్చని పోలీస్ వున్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.



కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా బాలశ్రీ అవార్డు అందుకొంటున్న నెల్లూరు వేద వ్యాస స్కూల్ విద్యార్థి షేక్ అజీమ్.

ఇది మహిళా సింహా'పురి'

నెల్లూరు కార్పొరేషన్‌లో స్త్రీ, పురుష ఓటర్లలో తేడా, జనాభా నిష్పత్తిలో వ్యత్యాసం స్వల్పమైన దీని ఆధారంగానే మేయర్ సీటు మహిళలకు రిజర్వు అయ్యింది. నగర పరిధిలో 2,48,418 మంది ఓటర్లున్నారు. వీరిలో స్త్రీ ఓటర్లు 1,24,811 మంది, పురుష ఓటర్లు 1,23,607 మంది; ఇద్దరి మధ్య తేడా 1204 ఓటర్లే. నగర జనాభా 3,78,428. ఈ దామాషా ప్రకారం చూసినా స్త్రీల సంఖ్య 1,87,906. మొత్తం జనాభాతో గుణిస్తే ఈ శాతం 49.65 చేరడంతో మహిళకే నెల్లూరు తొలి మేయర్ అయ్యే అవకాశం లభించింది. నగరంలో ఎస్‌సిలు 40,541; ఎస్‌టిలు 14,771 మంది, బిసిలు 44,483 మంది వున్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు వార్డుల రిజర్వేషన్లను జనాభా గణన ఆధారంగా, బిసిలకు ఓటర్ల లిస్టు ఆధారంగా ఇచ్చారు. ఈ రిజర్వేషన్ మూలంగా ఎస్‌సిలకు తీరని అన్యాయం జరిగింది. కార్పొరేషన్‌లో డివిజన్లు 50 చేసినా, గత మునిసిపల్ ఎన్నికల మాదిరి ఎస్‌సిలకు కేవలం 5డివిజన్లే కేటాయించారు. దీనికి హైదరాబాద్‌లోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయ అధికారులే కారణమని కలెక్టర్ చెబుతున్నారు. నెల్లూరు 32 డివిజన్‌లో అత్యధికంగా 7,395 మంది ఓటర్లుండగా, అత్యల్పంగా 16వ డివిజన్‌లో 2,853 మంది వున్నారు. జనాభా ప్రాతిపదికన డివిజన్ల విభజన చేశామని అధికారులు చెబుతున్నా ఈ విభజన తప్పుల తడికగా వుందని వారిచ్చిన గణాంకాలే వెల్లడించడం విశేషం.

మార్కెట్ నాగేశ్వరరావుపై ఫిర్యాదు

నెల్లూరు నగరంలోని 44వ డివిజన్‌లో కార్పొరేటర్‌గా స్వతంత్రంగా పోటీ చేస్తున్న రౌడీషీటరు పసుపర్తి నాగేశ్వరరావుపై ఆయన ప్రత్యర్థులు రాష్ట్ర ఎన్నికల కమిషనరు, డిజిపికి ఫిర్యాదు చేశారు. నాగేశ్వరరావు పలు హత్య కేసుల్లో నిందితునిగా పోలీసు రికార్డుల్లో వున్నాడని, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈయనపై రౌడీషీట్ వుందని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఆయన్ను సిపిఎం పార్టీ నుంచి బహిష్కరించిన విషయం గుర్తు చేశారు. నాగేశ్వరరావు తన పాత రౌడీ బాటలో నడుస్తూ ఈ వార్డులో పోటీ చేయాలనుకొంటున్న ఔత్సాహికులను పలు రకాలుగా బెదిరిస్తున్నట్లు స్పష్టం చేశారు. గతంలో ఆయన నిర్వహించిన రౌడీదర్బార్‌లు, మధ్యస్థాలతో కోటీశ్వరుడైన వైనాన్ని ఫిర్యాదులో వివరంగా వ్రాశారు. మన్సూర్‌నగర్‌లో నాగేశ్వరరావు అనుచరులు కొంత మంది మహిళలపై అత్యాచారం చేయడంతో వారంతా ఈ కాలనీ విడిచిన విషయం, ఇక్కడ కొన్ని ఇళ్లను స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్న విషయాన్ని పొందుపరిచారు. వారం పది రోజుల క్రిందట మునిసిపల్ కార్యాలయానికి మాజీ వైస్‌ఛేర్మన్ సందానిబాష వెళ్లి

కొరవ 11వ పేజీలో

అసలు ఓట్లకు ఎసరు

ఒక్కసారిగా ఆరువేల ఓట్లు, ఓటర్ల జాబితాలో చేరుస్తూ తెలుగుదేశం పార్టీ వారికి దిక్కైన నెల్లూరు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది మూలంగా, నెల్లూరు నగరంలో ఈసారి 15వేల మంది ప్రజలకు ఓటు హక్కు లేకుండా పోయింది. కలెక్టర్ రవిచంద్ర తన సత్య సంధతను నిరూపించుకోనంటూ; తన ఓటు కూడా లేకుండా చేసుకోవడంతో పాటు, వేల మంది ప్రజలకు ఓటు లేకుండా చేశారు. అసెంబ్లీ ఎన్నికలైతే నామినేషన్లు వేసే రోజు

దొంగ ఓట్లు దెబ్బ

వరకు కొత్తగా ఓటరుగా నమోదు కావచ్చు. స్థానిక సంస్థల ఎన్నికలకైతే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే వరకు ఫారం నెం.6 సమర్పించి ఓటు హక్కు పొందవచ్చు. ఎన్నికలు జరిగే రోజుల్లో మినహా వాస్తవానికి యేడాదిలోని 365 రోజులు ఓటరుగా ఎవరైనా తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చు. అయితే ఈ విషయాలను రెవెన్యూ అధికారులు ప్రచారంలో పెట్టరు. అందువల్ల ఎన్నికల ముందుగానే ఓటర్లుగా నమోదవుతుంటారు. ఈ వారం పది రోజులుగా నెల్లూరు ఆర్డీఓ కార్యాలయానికి

కొరవ 11వ పేజీలో

పాపం! చెంచమ్మ

అప్పోసప్పో చేసి సౌదీకి వెళ్లి తక్కువ కాలంలోనే పది రూపాయలు కూడబెట్టుకొందామని ఆశపడ్డ నెల్లూరు యువతి, ఏజంటు చేతిలో మోసపోయి వ్యభిచారిగా మారిపోయింది. ఆశల స్వప్నం చెదరిపోవడంతో పాటు చివరికి ప్రాణాంతకమైన ఎయిడ్స్ అంటించుకొని ఇంటికి చేరిన వైనం వింటే ఎవరికైనా బాధ కల్గక మానదు. కిసాన్‌నగర్‌కు చెందిన వేముల చెంచమ్మకు ఏడేళ్ల క్రితం వివాహమయ్యింది. ఇద్దరు బిడ్డలు పుట్టాక భర్త నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ దశలో చెంచమ్మను సౌదీకి

సౌదీ పేరుతో మోసం

పంపించి పదివేల జీతం ఇప్పిస్తానన్న ఏజంటు ఆమె వద్ద 50వేల రూపాయలు తీసుకొని ముంబాయిలో విడిచి పెట్టేశాడు. మరో మార్గం లేక, ఇంటికి రాలేని స్థితిలో చెంచమ్మ వ్యభిచార కూపంలో దిగిపోయింది. పడుపు వృత్తిలో సంపాదించిన మొత్తాన్ని పిల్లలకు పంపిస్తూ సౌదీలో వున్నట్లు బంధువులకు నమ్మబలికింది. ఆరు నెలల క్రితం జ్వరం వచ్చిన చెంచమ్మకు పరీక్షలు చేయగా ఎయిడ్స్ అని తేలింది. ఎర్రగా బొద్దుగా వుండిన ఆమె ఇప్పుడు ఎముకల గూడు కావడంతో వ్యభిచార గృహ నిర్వాహకురాలు తరిమేసింది. మృత్యు ముఖంతో ఇంటికి చేరిన చెంచమ్మను దయార్ద్రులు ఆదుకొని వైద్య సహాయం చేయిస్తే కొన్నాళ్లయినా బతుకుతుంది. చెంచమ్మ పిల్లలను ప్రభుత్వం ఏదో విధంగా ఆదుకోకుంటే వాళ్లు దిక్కులేని వాళ్లయ్యి వీధిన పడిపోవడం ఖాయం.

నెల్లూరులో 'బెల్ట్‌బార్'ల జోరు

నెల్లూరులో మద్యంషాపులకు అనుబంధంగా నడుపుతున్న అనధికార బార్ల మూలంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు నష్టపోతూంది. దీన్ని నివారించాల్సిన ఎక్సైజ్ శాఖ లందాలు మరిగి ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. మద్యం షాపుల్లో లూజుగా మద్యం విక్రయించకూడదు. ఇక్కడే కూర్చోబెట్టి మద్యం తాగించకూడదు. మద్యంకు లైసెన్సు ఫీజు పది లక్షలుంటే, బారుకు 18 లక్షలు కట్టాలి. దీనికి ఎయిర్ కండీషన్ హాల్, పార్కింగ్ స్థలం చూపించడం, అక్కడ అమ్మే తిండిపై 8 శాతం వస్తు చెల్లించాలి. ఈ నిబంధనలన్నీ పాటిస్తే ఖర్చు తడిచి మోపెడవుతుందని భావిస్తున్న బ్రాండీషాపుల యజమానులు, బార్ లైసెన్సులు పొందకుండానే అనధికార బార్లు నిర్వహిస్తున్నారు. నగరంలో 45 మద్యం షాపులుంటే; అన్ని షాపులకు అనుబంధంగా అనధికార బార్లు నడుస్తున్నాయి. తిండితో పాటు కాలక్షేపానికి కేబుల్ టీవిలు ఇక్కడ పెట్టేశారు. దీంతో ఇక్కడ మందుబాబుల సందడే సందడి.

ఎక్సైజ్ ప్రేక్షక పాత్ర

అనధికార బార్లను చూసీ చూడనట్లు వదలివేయడం మూలంగా ఎక్సైజ్ శాఖకు మద్యం షాపుల సిండికేట్ నెలసరి ఐదు లక్షల రూపాయలు లంచమిస్తుంది. ఈ మొత్తాన్ని పుచ్చుకొంటున్న ఎక్సైజ్ అధికారులు ఎవరైనా వున్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే అవి స్టోర్‌రూమ్‌లు, కూల్ డ్రింక్ షాపులని నివేదికలు పంపడం రివాజుగా మారింది. అనధికార బార్ల మూలంగా శాంతిభద్రతల సమస్యతో పాటు ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండి పడుతున్నా దీన్ని పట్టించుకొనే వారు లేకపోవడం బాధాకరం.

రైతు వెలుగు పుస్తకావిష్కరణ

మాజీ వ్యవసాయ శాస్త్రవేత్త రమణారెడ్డి రచించిన రైతు వెలుగు పుస్తకావిష్కరణ సభ 28తేది టౌన్‌హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో జెఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెటిను

కొరవ 11వ పేజీలో

6వ వర్ధంతి



కీ॥శే॥ అబ్బూరి విఠలింగేశ్వరరావు గారు

జనన: 26.1.1942

మరణ: 3.9.1999

కీ॥శే॥ అబ్బూరి విఠలింగేశ్వరరావు గారు

మీరు మా నుండి దూరమై 6సం॥లు గడచినా మీ జ్ఞాపకాలతో నిత్యం స్మరిస్తూ... మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్న...

కుటుంబ సభ్యులు...

Padmavathi Ads-98481 58915

జిల్లా వార్తలు

గూడూరులో గడబిడ

గూడూరు మునిసిపాలిటీలో ప్రధాన రాజకీయ పార్టీలు అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నాయి. దీంతో ఏ పార్టీ అభ్యర్థిత్వాలు ఎలా వుంటాయో అంతుబట్టడం లేదు. ప్రతి పార్టీలోనూ వెన్నుపోటు రాజకీయాలు ఎక్కువయ్యాయి. పార్టీ టిక్కెట్ దక్కక పోయినా ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలవడం, అలా గెలిచిన వారిని మళ్లీ ఆ పార్టీలు అక్కున చేర్చుకోవడం గూడూరు మునిసిపల్ రాజకీయాలలో కొత్తేమీ కాదు. కాంగ్రెస్‌లో డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి, కోడూరు మీరారెడ్డిల

ఎన్ని'కలలు'

మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. దీంతో టిక్కెట్ల వేట రసకందాయంలో పడింది. టిడిపిలో కూడా గ్రూపు రాజకీయాలు బట్టబయలయ్యాయి. గత మునిసిపల్ ఎన్నికలలో పార్టీ అధికారం కోల్పోయినా, ప్రత్యేకంగా ఆఫీసు కార్యాలయం ప్రారంభించి పార్టీ మనుగడకు శ్రమించామంటూ ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు రమణారెడ్డి చెబుతున్నారు. అయితే రాపూరు మాజీ శాసన సభ్యుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి పార్టీ వ్యవహారాలలో చురుకుగా పాల్గొంటుండడంతో పాతకాపులకు ఆగ్రహం కలిగిస్తోంది. టిడిపిలో ప్రస్తుతం మూడు వర్గాలు అంతర్గత పోరులో నిమగ్నమయ్యాయి. నల్లపురెడ్డి హరినాథరెడ్డి, పాశం సునీల్‌కుమార్, రమణారెడ్డి టిక్కెట్లు తమ వర్గీయులకే చెందాలని వాదిస్తుండగా, మాజీ ఎమ్మీ రాజేశ్వరమ్మ, మాజీ టిడిపి పట్టణాధ్యక్షుడు కిరణ్ కుమార్‌లు తమ వారి టిక్కెట్లు కోసం పట్టుబిగించారు. బిజెపి వారు సైతం తమ పార్టీ మనుగడకు కనీసం ఐదు లేక ఆరు స్థానాలలో పోటీ చేయాలని ఉరకలు వేస్తున్నారు. దీంతో ప్రతి

కొరవ 7వ పేజీలో

మన్నేధ అధికారిపై వేటు

కామకునిగా మారి తన క్యాంపు కార్యాలయాన్ని తన నెచ్చెలి ఇంట పెట్టి ఆమె చెప్పినట్లే పలు అవినీతి పనులు చేసిన ఎఎస్‌పేట ఎమ్మార్వో రామసుబ్బయ్యను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఎమ్మార్వో సి.ధీమవరం గ్రామంలో తన ప్రియురాలి ఇంట బసచేసి భూ పంపిణీలో పలు అవకతవకలకు పాల్పడ్డాడు. ఈ విషయం డిఆర్వో చేసిన విచారణలో వెల్లడయ్యింది. దీంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఆత్మకూరు ఎమ్మార్వో శ్రీనివాస మూర్తిని ఎఎస్‌పేట ఎమ్మార్వోగా ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహించమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎమ్మార్వో రాసలీలలను 'జమీన్ రైతు' బట్టబయలు చేసిన విషయం పాఠకులకు విదితమే.

వరద నీటిపై ఉదయగిరి రైతుల ఆశలు

జిల్లాలో సోమశిల జలాశయం నీరందని ఏకైక అసెంబ్లీ నియోజక వర్గం ఉదయగిరి. సాగునీటి వనరులు కూడా అంతంత మాత్రంగానే వున్న ఈ నియోజక వర్గంలో అత్యధికులు

కొరవ 8వ పేజీలో



పొదలకూరులో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. ప్రక్కన తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు నువ్వుల మంజుల.

అభ్యర్థులు కావలెను

మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌తో కావలిలో ఎన్నికల సందడి మొదలయ్యింది. అయితే ఏ వార్డులో ఎవరు పోటీ చేయాలన్న విషయమై మల్లగుల్లాలు పడుతున్నారు. కావలి పట్టణంలోని 28 వార్డులను, 37 వార్డులు చేశారు. ఏ పార్టీకి కూడా అన్ని వార్డులపై ఇంకా సరైన అవగాహన లేదు. మాంత్రికుడి ప్రాణం చిలకలో వున్న ట్లుగా, ఈ వార్డుల విభజన మాజీ మునిసిపల్ ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టి తనకు అనుకూలంగా జరిపించుకున్నారు. పట్టణంపై గ్రంధికి గణనీయమైన పట్టు వుండడంతో ఈ విభజన తనకు లాభిస్తుందని భావించారు. ఛైర్మన్ బిసి (జనరల్) కావడంతో వార్డులలో తన మనుష్యులను నిలబెట్టి గెలిపించుకొనే వరకే పరిమితం కాక తప్పదు. యానాదిశెట్టి చేసిన వార్డుల విభజనపై మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్లే మండిపడుతున్నారు. వీధులను ఖండఖండాలుగా చేయించడంతో గతంలో గెలిచిన కౌన్సిలర్లందరూ తిరిగి ఎక్కడ నుంచి పోటీ చేయాలన్న దానిపై సరైన అవగాహనకు రాలేక పోతున్నారు. కావలి పట్టణంపై మంచి పట్టు కలిగిన కాంగ్రెస్ పార్టీ వారే ఇంత గందరగోళ పరిస్థితిలో వుండటం విశేషం. ఇక దేశం, బిజెపిల పరిస్థితి మరీ విచిత్రంగా వుంది. ఇరు పార్టీలలో ఏ ఒక్క నాయకునికి కూడా పట్టణంలోని వార్డులపై అవగాహన లేదు. దీంతో వార్డులలో పోటీచేసే వారి కోసం వేటలో పడ్డారు. మునిసిపల్ ఛైర్మన్ సీటు బిసి (జనరల్) కావడంతో బిసి వార్డులకు గిరాకీ ఏర్పడింది. 37 వార్డులలో ఎనిమిది వార్డులు బిసి(జనరల్)కు, మరో నాలుగు వార్డులు బిసి మహిళలకు కేటాయించారు.

కావలిలో ఇదీ పరిస్థితి

తిరిగి మరోసారి ఛైర్మన్‌గా ఎన్నిక వుదామనుకున్న యానాదిశెట్టికి ఈ సారి అవకాశమే లేదు. దేశం వైపు నుంచి బిసి అభ్యర్థిగా ఛైర్మన్‌కు డాక్టర్ ప్రభాకర్‌నాయుడు పోటీ పడ్తున్నారు. 15 ఏళ్ల క్రితం ఇదే రిజర్వేషన్ కోటాలో ఈ డాక్టర్, ఛైర్మన్‌గా గెలిచారు. మాజీ జడ్పీటీసి సభ్యుడు నాయుడు రాంప్రసాద్ సైతం ఛైర్మన్‌గిరిపై ఉత్సాహంగా వున్నారు. కాంగ్రెస్ విషయానికొస్తే, దామిశెట్టి బ్రదర్స్‌లో పెద్దవాడు శ్రీనివాసులు నాయుడు ఛైర్మన్ సీటును ఆశిస్తున్నారు. ఇప్పటికే తమ్ముడు పూర్ణచంద్రరావు మండల పరిషత్ అధ్యక్షుడిగా వుంటూ అప్రతిష్ట తెచ్చుకుని వున్నారు. ఈ పదవిలో

కొరవ 8వ పేజీలో

భోగోలులో రౌడీ గోల

గత ఏడాదిగా బోగోలులో రౌడీలు రాజ్యమేలుతున్నారు. కప్పరాళ్లతిప్పకు చెందిన వ్యక్తులు ఇబ్రహీంపేట, బోగోలులో బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. రౌడీదర్బార్లు నిర్వహిస్తున్నారు. వీరంతా అధికార పార్టీ మద్దతుదార్లు కావడంతో పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి. కప్పరాళ్లతిప్ప స్టేషన్ పరిధిలో 148 మంది రౌడీషీటర్లున్నారు. పోలీసులు వీరిపట్ల సానుకూలంగా వ్యవహరిస్తుండడంతో వీరిని ఎదుర్కోను యువకులంతా ఒక యాక్షన్ టీమ్‌గా ఏర్పడ్డారు. దీనిమూలంగా

ఎవరికీ పట్టదా?

బోగోలు అట్టుడుకుతోంది. ఎస్పీ ఈ వ్యవహారంలో శ్రద్ధ చేసుకుంటే బోగోలులో గందరగోళాలు తప్పేట్లు లేవు.

కడపలో దొరికిన రమణారెడ్డి హంతకుడు

దక్కిలి తెలుగుదేశం నాయకుడు దండోలు రమణారెడ్డి హత్య కేసులో నిందితుడ్ని కడప పోలీసులు అరెస్ట్ చేశారు. రమణారెడ్డి హత్య జరిగిన తర్వాత దీన్ని ముజీబ్, బండి విజయకుమార్, వెంకట్రావు చేశారని హతుని కుటుంబీకులు ఆరోపించారు. కాని ఈ హత్య తామే చేసినట్లు జనశక్తి గ్రూపు ప్రకటించింది. హత్య కేసులో ప్రధాన నిందితుడు బండి విజయకుమార్‌ను అరెస్ట్ చేసి జిలెటిన్ స్టిక్కులు, డిటోనేటర్లు వున్న బ్యాగులను స్వాధీనం చేసుకొన్నారు. విజయకుమార్ రెండు హత్య కేసుల్లో నిందితుడని కడప ఎస్పీ ప్రకటించారు. ఇతను జనశక్తి నక్సల్ గ్రూపుకు చెందిన వాడని తేలడంతో మిగతా ఇద్దరు నిందితుల కోసం నెల్లూరు పోలీసులు వేట మొదలెట్టారు.

ఆర్టీసిపై పై"వేటు"

ఆర్టీసి నష్టాలకు కారణం నువ్వంటే నువ్వని ఆర్టీసి కార్మికులు, ప్రభుత్వం పరస్పరం దూషించుకుంటూ కాలయాపన చేస్తుంటే, వీరిద్దరి నడుమ ప్రైవేటు వాహనదారులు లాభాలు గడిస్తున్నారు. గూడూరులో పాతబస్టాండ్ నుంచి ప్రైవేటు ఆపరేటర్లు మారుమూల ప్రాంతాలకు బస్సులను తిప్పుతూ ఆదాయం గడిస్తున్నారు. గూడూరు పరిసరాలు చెన్నూరు, చేడిమాల, తిక్కవరం, మనుబోలు వంటి ప్రాంతాలకు కిక్కిరిసిన ప్రయాణీకుల మధ్య ప్రైవేటు బస్సులు తిరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ వాహనాలు లాభాల పంట పండించుకొంటుంటే ఆర్టీసి వారు చోద్యం చూడడం తప్పితే మరేమీ చేయడం లేదు. వ్యాపారులు, చివరకు విద్యార్థులు కూడా ఈ ప్రైవేటు వాహనాలనే ఆశ్రయిస్తున్నారు. ఆర్టీసి వారు ఖాళీ బస్సులతో వీరి వెనుక వెళ్లడం మూలంగా ఆదాయం పొందలేక పోతున్నారు. గూడూరు పరిసర గ్రామాలకు ఆర్టీసి విధిగా గ్రామీణ సర్వీసులను క్రమం తప్పకుండా, సమయ పాలన పాటించి నడపగలిగితే కాసుల వర్షం కురుస్తుంది. గూడూరు డిపో వారు ఆ దిశగా చర్యలు చేపట్టాల్సి వుంది.

ఈ దవాఖానా చావుల రాణా

అమాయకులైన తల్లీ బిడ్డల ప్రాణాలు బుచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో గాలిలో కలిసిపోయాయి. దీంతో ఒక కుటుంబం రోడ్డున పడింది. సంగం మండలం జెండాదిబ్బకు చెందిన గిరిజన మహిళ వెంకటరమణమ్మ వారం రోజుల క్రితం తొలత ఇంటిలోనే ఒక బిడ్డను ప్రసవించింది. రెండవ బిడ్డ కడుపులోంచి రాకపోవడంతో బుచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. ఆస్పత్రిలోని సిబ్బంది రెండవ బిడ్డను తీయడంలో నిర్లక్ష్యం వహించగా కాన్పుల గదిలోని టేబుల్ మీద నుంచి వెంకటరమణమ్మ కిందపడి మరణించింది. దీంతో హడావుడిగా సిబ్బంది వీరి కుటుంబీకులకు కొంత నగదు ఇచ్చి పంపివేశారు. అంత వరకు బాగానే వుంది. మొదట పుట్టిన బిడ్డను ఈ హడావుడిలో వారు ఆస్పత్రిలో మర్చిపోయారు. ఈ బిడ్డను తండ్రి దగ్గరకు చేర్చకుండా గమ్మునుండిపోయారు. కానీ ఒక నర్సు ఆ బిడ్డను తీసుకెళ్లి నెల్లూరులోని ఒకరి ఇంట్లో పెట్టేసింది. అసలు ఆ బిడ్డను ఆ నర్సు ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చిందో అర్థం కాని పరిస్థితి. ఇది జరిగి నాలుగు రోజులయ్యాక నా బిడ్డను నాకు ఇప్పించండని ఆ పసిబిడ్డ

అధికారులు పట్టించుకోరా?

తండ్రి పట్టి అడగడంతో ఈ విషయం వెలుగు చూసింది. ఆ పసిబిడ్డను ఆ తండ్రికి అప్పచెప్పేందుకు బుచ్చి ఆస్పత్రిలో నాలుగు రోజులు హైడ్రామా నడిచింది. ఆ బిడ్డ గురించి తనకేమీ తెలియదని కొద్దిసేపు, దనిపోయిందని కొద్దిసేపు, చివరికి సాయంత్రానికి బిడ్డను ఆ నర్సు తేవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఈ విషయం మీద వైద్య ఆరోగ్య శాఖకు ఎందుకు స్పందించలేదో అర్థం కావడం లేదు. గిరిజన మహిళల ప్రాణాలంటే అంత అలుసా? అదే విషయం అగ్రవర్ణాల వారికి జరిగి వుంటే గమ్మునుండి పోయేవారా జిల్లా అధికారులు? ఆస్పత్రి సిబ్బంది మీద అంత ప్రేమ ఎందుకు జిల్లా వైద్యాధికారికి? ఇంత చేసినా ఆ నర్సుకు కనీసం ఛార్జిమెమో, బదలీ కాని చేయలేదు. బుచ్చి ప్రభుత్వ ఆస్పత్రి చేరే వారికి ప్రాణాలు పోయాల్సింది పోయి ప్రాణాలు తీసేస్తున్నారు. గర్భవతులు వచ్చారో ఇక అంతేసంగతులు. జిల్లా కలెక్టర్, బుచ్చి ప్రభుత్వాస్పత్రిలోని సిబ్బందిని, డాక్టరుని ఒక దారికి తేవాల్సిన అవసరం వుంది.

వినాయక చవితి స్పెషల్ ఆఫర్



ఫ్యాన్సీ, వర్క్, శిల్క్ శారీస్‌పై
అత్యంత తగ్గింపు ధరలు
అన్నిరకాల రెడీమేడ్స్‌పై
10%
స్పెషల్ డిస్కౌంట్

ISO 9001 : 2000 గుర్తింపు పొందిన ఏకైక సంస్థ

చందన బ్రదర్స్
G.T. రోడ్
నెల్లూరు

CREDIT & DEBIT CARDS ACCEPTED

పట్టు, ఫ్యాన్సీ, వస్త్రాభరణాలు, వర్క్ శారీస్ • సూటింగ్స్ - షర్టింగ్స్ • మెడీకాట్ • గార్మెంట్స్ • రెడిమేడ్స్

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు విశ్లేషణ

సిపిఎం సీట్లు ఖరారు కాలేదు

నెల్లూరు కార్పొరేషన్‌లో సిపిఎం పోటీ చేసే డివిజన్ల విషయమై కాంగ్రెస్, సిపిఎంల మధ్య చర్చ జరిగి, 13 డివిజన్లు వారికి ఖరారైనట్లు వార్త లొచ్చాయి. కాని సిపిఎం నెల్లూరు మునిసిపాలిటీలో గతంలో ప్రాతినిధ్యం వహించిన ఐదు సీట్లు మాత్రమే తిరిగి కేటాయిం చాలన్నది కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఆలోచన. సిపిఎం పోటీ చేయాలనుకొంటున్న డివిజన్ల సంఖ్యపై తుది నిర్ణయం హైదరాబాద్‌లోనే తీసుకొంటారు.

140 ఓట్ల తొలగింపు

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నాన్ బెయిలబుల్ వారంట్లున్న 140 మంది పేర్లను ఓటర్ల లిస్టు నుంచి తొలగిస్తారు. ఎన్నికల కమిషన్ తీసుకొన్న నిర్ణయంతో ఈ ఓట్లను తొలగించనున్నారు. రౌడీషీటర్ల పోటీ విషయమై ఎన్నికల కమిషన్ ఒక నిర్ణయానికి రాకపోవడంతో పలువురు పోటీ చేస్తున్నారు. ఈ వ్యవహారమై ఎన్నికల కమిషన్ ఒక నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది.

బిజెపికి అభ్యర్థుల కరవు

నెల్లూరు కార్పొరేషన్‌లో తొలిసారిగా ఒంటరి పోరుకు సిద్ధపడ్డ బిజెపి తరపున పోటీ చేయడానికి అభ్యర్థుల కరవు ఏర్పడింది. 35డివిజన్ల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినా 15మినహా మిగతా వాటిల్లో పోటీ చేయను ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో పార్టీ పరవు కాపాడను జిల్లా నేతలు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలిసింది.

వ్యక్తిపై యాసిడ్ దాడి

నెల్లూరు కోటమిట్టలోని షాదీ మహల్‌లో 1తేది గౌస్‌బాష అనే యువకుడిపై ఇస్మాయిల్ యాసిడ్ పోసి గాయపర్చాడు. గౌస్‌బాష పదేళ్ల క్రిందట నెల్లూరు నుంచి నల్గొండ జిల్లా సూర్యాపేటకు వెళ్లి స్థిరపడ్డాడు. అక్కడ వెండికి మెరుగు పెట్టే దుకాణం పెట్టాడు. గౌస్‌బాష పొరుగింటి వాడైన ఇస్మాయిల్ కూడా సూర్యాపేట వెళ్లి స్థిరపడ్డాడు. ఇస్మాయిల్ లేని సమయం చూసుకొని అతని భార్యపై గౌస్‌బాష అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో అక్కడ నుంచి తిరిగి వచ్చేసిన ఇస్మాయిల్ కక్షకట్టి ఏడేళ్ల తర్వాత సూర్యాపేట నుంచి నెల్లూరు వచ్చిన గౌస్‌బాషపై యాసిడ్ పోశాడు. శరీరం తీవ్రంగా కాలిన గౌస్‌బాషను పెద్దా స్పత్రిలో చేర్చి ఒకట నగర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లక్షలార్జించిన కౌన్సిలర్లు!

రద్దయిన నెల్లూరు మునిసిపాలిటీలో కౌన్సిలర్లుగా వ్యవహరించిన 44 మందిలో 30 మందికి పైగా పదవులను అడ్డం పెట్టుకొని లక్షలార్జించారు. బినామీ పేర్లతో కాంట్రాక్టులు, నానా అడ్డగోలు ఒప్పందాలతో వేలకు వేలు కమీషన్లు పొందారు. వీరిలో సిపిఎం, బిజెపి కౌన్సిలర్లు వున్నారు. 15మంది మాజీ కౌన్సిలర్లయితే ఆకాశ హర్మ్యాలను పోలిన ఇళ్లు ఈ నాలుగేళ్లలో కట్టారు. వీళ్లనే నెల్లూరు ప్రజలు మళ్లీ కార్పొరేటర్లు చేస్తే ప్రజలకు చేసే సేవ ఏమీ లేకపోయినా కోటీశ్వరులవడం ఖాయం. కాబట్టి తమ కోసం నిస్వార్థంగా పనిచేసే వారికే ప్రజలు కార్పొరేటర్లుగా పట్టం కడితే బాగుంటుంది.

"గూడూరు"పట్టణానికి క్రొత్త శోభ

"గోల్డెన్ గూడూరు"తో కోటి కాంతుల ప్రభ



"గోల్డెన్ గూడూరు"

మీకందిస్తున్నాము.

మీ
ఎ.నాగేశ్వర రావు

SLS శ్రీ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్

ప్రమోటర్స్ & బిల్డర్స్,

1st Floor, Hotel Abhiram, Achan Street, Nellore.
Ph: 5526777, Cell: 98490 53994, 98480 53994.

చిన్నారి హార్ట్‌ఫౌండేషన్‌కు రెండు లక్షల విరాళం

పేద పిల్లల గుండె ఆపరేషన్లు చేయించే నిమిత్తం నెల్లూరులో నెలకొల్పిన చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు ప్రవాస భారతీయులు; కదిరి నాయుడుపల్లికి చెందిన డాక్టర్ రామిరెడ్డి ఓబుల్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, డాక్టర్ కేశవరెడ్డి రెండు లక్షల రూపాయలను ఆర్‌జిఆర్ చారిట బుల్ ట్రస్ట్ ఛేర్మన్ వి.శ్రీధర్‌రెడ్డి ద్వారా ఫౌండేషన్ ఛేర్మన్ కెవి రత్నంకు అందిం చారు.

ఫౌండేషన్‌కు శ్రీకాళహస్తిలోని దివల్లిక్ క్లబ్ తరపున చీఫ్ అడ్వయిజర్ మారంరెడ్డి రామసుబ్బారెడ్డి 10వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. రామసుబ్బారెడ్డి గతంలో నెల్లూరు మునిసిపాలిటీలో ఇంజనీరుగా పని చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ప్రవాస భారతీయులు ఫౌండేషన్‌కు విరాళాలిచ్చి చిన్నారి గుండెలను కాపాడాలని ఛేర్మన్ కె.వి.రత్నం కోరుతున్నారు.

కాంగ్రెస్

2వ పేజీ కొరవ

తెలుగుదేశం బాధ్యత మొత్తం చంద్రమోహనరెడ్డికి అప్పచెప్పాడు చంద్రబాబు. అంత అధికారం తనకు వుంది కదాని ఇంతకాలం తన విరోధులుగా వుండిన రమేష్‌రెడ్డి, అనురాధ వంటి వారిని అణగ తొక్కడానికి చూడలేదు చంద్రమోహనరెడ్డి. పార్టీ గెలుపుకు ఎవరి అవసరం ఎంత వరకు వుందో అంతమేరా స్వీకరించడానికి రమేష్‌రెడ్డి ముందు తానే తగ్గి మరీ నగరంలోని అన్ని వర్గాలను ఏకం చేశాడు. ప్రతి వార్డులోను గెలుపు అవకాశం ఎవరికి వుందో ప్రత్యేకంగా సర్వే జరిపించి మరీ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. వైటి నాయుడు, శ్రీధరకృష్ణారెడ్డి, రమేష్‌రెడ్డిలు ముగ్గురినీ సముదాయించి, వర్గాలకు అతీతంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నాడు. ద్వితీయ స్థాయిలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెంకటస్వామి నాయుడు వంటి వారినీ కలుపుక పోతున్నాడు. దీని ఫలితంగా తెలుగుదేశం అభ్యర్థుల ఎంపిక నిశ్శబ్దంగా జరిగి పోతున్నది. ఎక్కడా అలుకలు, ఆగ్రహాలు, అసంతృప్తులు లేవు. మొత్తం వార్డులు తన చేతికి అప్పచెప్తేనే తన సహకారం వుంటుందని తొలుత బెదరింపులకు దిగిన రమేష్‌రెడ్డి కూడా చివరికొచ్చేసరికి చంద్రమోహనరెడ్డి చాణక్యానికి మౌనంగా తలవంచాడు.

ఈ వార్త వ్రాసే సమయానికి నగరంలో మొత్తం 50వార్డులలో 42 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి అయిందట. తతిమా వార్డులు కూడా ఈ రోజు (2తేది) రాత్రికి పూర్తి అవుతాయని అంచనా. రేపటి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాల చీకాకు లేకుండా ఎన్నికల ప్రచారానికి సమాయత్తం అవుతున్నది. ఏ ఒక్క స్థానంలో కూడా తెలుగుదేశం తిరుగుబాటు అభ్యర్థి అనేవాడు రంగంలో లేకుండా జాగ్రత్త పడుతున్నారు. మేయర్ అభ్యర్థిత్వంపై కూడా నామినేషన్ల లోపలే ఒక అవగాహనకు రావాలని సమకడుతున్నట్లు తెలుస్తున్నది. బహుశా మాజీ మునిసిపల్ ఛేర్మన్, రమేష్‌రెడ్డి సతీమణి శ్రీమతి తాళ్లపాక అనురాధ తెలుగుదేశం మేయర్ అభ్యర్థిగా నామినేషన్ నాడే ప్రకటింపబడవచ్చు.

చంద్రమోహనరెడ్డిలో ఇంత సమన్యయం, ఇంత సర్దుబాటు ధోరణి, ఇంత రాజకీయ చాణక్యం ఎప్పుడు అలవడ్డాయో అర్థమే కావడం లేదు. చంద్రబాబు తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్న ఒకే ఒక్క అంశం ఆయన్ను వర్గ రాజకీయాల నుంది ప్రక్కకు తప్పించినట్లుంది. రాజకీయ వాదులు తమకంటే తమ పార్టీ గొప్పది అన్న సత్యం గ్రహించడం ఇద్దరికీ ఆరోగ్యం. ఇదే తీరులో వెళ్తే అభ్యర్థిత్వాలలోనే కాదు, గెలుపులో కూడా చంద్రమోహనరెడ్డి, చంద్రబాబు దగ్గర మంది మార్కులు కొట్టడం ఖాయం కావచ్చు.

గూడూరులో బ్యాలెన్స్!

గూడూరు మునిసిపల్ ఎన్నికల రాజకీయం కొంతవరకు సాఫీగా సాగిపోతున్నట్లే కన్పడుతున్నది. ఇటు కాంగ్రెస్, అటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాల ఎంపిక కూడా నిశ్శబ్దంగా జరిగిపోతున్నది. కాంగ్రెస్‌కు సంబంధించి డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి మొత్తం బాధ్యత స్వీకరించాడు. ఎన్నికల కమిటీలో తాను, ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావు మాత్రమే వున్నప్పటికీ, తనకు గిట్టని మాజీ ఛేర్మన్ కోడూరు కల్పలత, మీరారెడ్డిల నుంచి కూడా వారి సిఫార్సుల జాబితా అడిగి తీసుకున్నాడని వినికిడి. అయితే మీరారెడ్డి అంతకు ముందే ఆనం వివేకానందరెడ్డి ప్రేరణతో 23 టిక్కెట్లు తనకు కావాలని ఒక జాబితా వ్రాసి పిసిసి అధ్యక్షుడికి సమర్పించి వచ్చాడట. గత ఎన్నికలలో తాను ఓడిపోయిందే గాక ఒక్క వార్డు అభ్యర్థిని కూడా గెలిపించుకోలేక పోయిన మీరారెడ్డి ఒకేసారి 23 స్థానాలు కోరడం దురాశ కాక మరేమౌతుంది. ఎంత సర్దుబాటుకు వచ్చినా గోపాలరెడ్డి అన్ని గొంతెమ్మ కోరికలు తీర్చలేడు కదా? అందువల్ల తన అంచనాలో గెలుపు ఖాయం అని భావించే అభ్యర్థులతో ఒక జాబితా తయారు చేసి, దాన్ని జిల్లా ఎన్నికల కమిటీ సమావేశంలో పెట్టి ఆమోద ముద్ర వేయించి హైదరాబాదుకు పంపాడు. బహుశా ఆనం వారి వెంట మీరారెడ్డి కూడా మరొక జాబితా చేత పట్టుకుని హైదరాబాద్ రైలు ఎక్కుతాడేమో. వివేకానందరెడ్డికి గూడూరు రాజకీయానికి సంబంధం ఏమిటో అర్థం కాక గూడూరు కాంగ్రెస్ వాదులు తల గోక్కుంటున్నారు. నెల్లూరులో పార్టీని నాశనం చేసింది చాలక గూడూరుకు కూడా దిగబడుతున్నాడా అని శాపనార్థాలు పెడుతున్నారు.

తెలుగు దేశానికి సంబంధించి దాదాపుగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయిపోయినట్లే వుంది. మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి గుట్టు చప్పుడు కాకుండా పనిపూర్తి చేస్తున్నాడు.

కావలిలో కుదుట పడిన కాంగ్రెస్ - వీధులకెక్కిన తెలుగుదేశం

కావలిలో మాత్రం పరిస్థితి తతిమా రెండింటికీ భిన్నంగా వుంది. ఒంగోలు ఎమ్మీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎట్లనో తంటాలు పడి కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలనూ ఏక త్రాటి మీద నడిపగలిగాడు. మాజీ ఎమ్మెల్యే యానాదిరెడ్డి గారికి నచ్చచెప్పుకుని అందరిదీ ఒకేమాట ఒకే బాట అన్పించ చేసుకున్నాడు. దానితో అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ, శీనయ్యల చేతుల మీదుగా సాఫీగా సాగిపోతున్నది. పేచీలు, పితలాటకాలు లేవు.

అయితే మాజీ ఛేర్మన్ గ్రంథి యానాది శెట్టి మాత్రం మంకుపట్టి వున్నాడట - తనకు కావలి మార్కెటింగ్ కమిటీ ఛేర్మన్ పదవి ఇస్తేనే ఎన్నికలలో పార్టీకి పని చేస్తాను - అని. ఎన్నికల తర్వాత చూసుకుందాము అని నచ్చచెప్పినా విన్పించుకోవడం లేదట. నామినేషన్ల తేది లోపల తనకు ఛేర్మన్ పదవికి సిఫార్సు చేస్తూ ఎమ్మెల్యే పార్థసారథమ్మ గారు ప్రభుత్వానికి జాబు వ్రాయాలని పట్టుబట్టడంతో అతడికి ఎట్లా సర్దిచెప్పాలో తెలియక తలపట్టుకుని వున్నాడు శీనయ్య.

తెలుగుదేశం పరిస్థితి మూతం కుక్క చింపిన విస్తరి వలె వుంది. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఇక్కడ ఎట్టిపరిస్థితిలోనూ తెలుగుదేశం పార్టీ ఓడిపోయేటట్లు చూస్తానని శపథం పట్టారట. అందుకోసం తెలుగుదేశం గెలుపు అవకాశం వున్న దాదాపు 15స్థానాలలో స్వతంత్ర అభ్యర్థులను నిలపాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. కావలి రాజకీయాలలో తనకు సరైన గుర్తింపు ఇవ్వనందుకు ఈ రూపంలో ప్రతీకారం తీర్చుకోవాలన్నది ఆయన కోరిక అట. వేణుగోపాలరెడ్డి గారికి ఇటీవల పద్దంటి డబ్బు అన్నట్లు సంపద పచ్చి పడుతున్నదట. వ్యాపారాలలో కోట్లాది రూపాయలు పోగుపడు తున్నాయట. అందులోంది కొంచం చిల్లర విదిల్చినా కావలిని తీంతారు చేయవచ్చు అన్నది ఆయన అంచనా. సిరిగల వారి ఆలోచనలు ఇట్లనే వుంటాయి.

ఎమ్మెల్యేలు

మొదటి పేజీ కొరవ

రావడం లేదు. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్లలో తమపై నక్సలైట్లు దాడి చేయడానికి సంకల్పిస్తే పోలీసు ఆపలేదు అన్న భయమే అందుకు కారణం. పోలీసుకు ఈ పరిణామాలు తెలుస్తూనే వున్నాయి. కానీ తమ ప్రతిష్ట కోసం ఎమ్మెల్యేలను ఆ క్వార్టర్లలోనే వుండమని చెప్పడానికి ఎవరూ సాహసించడం లేదు. ఒకవేళ జరగరానిది జరిగితే ఆ బాధ్యత తమ మీద పడుతుందన్న భీతితో వారు ఎమ్మెల్యేలు రాత్రిపూట వేరే ఇళ్లకు వెళ్తున్నా చూసీ చూడనట్లు వుండిపోతున్నారు.

తెలంగాణా, నల్లమల ప్రాంతం ఎమ్మెల్యేలలో నక్సలైట్ల పట్ల రేకెత్తి వున్న భయానికి ఇదొక చిన్న వుదాహరణ మాత్రమే. ఈ ప్రాంతాలలోని ఎమ్మెల్యేలందరూ నిత్యం ప్రాణ భయంతో అల్లాడిపోతున్నారు. ఎప్పుడేమి జరుగుతుందో అన్న భీతితో వణికిపోతున్నారు.

రెఫరెండం

మొదటి పేజీ కొరవ

కేంద్ర నాయకత్వం కూడా సంతోషంగా లేదని దిగ్విజయ్‌సింగ్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ఎఐసిసి ప్లీనరీ సమావేశాలు అక్టోబరు రెండవ వారంలో జరపాలని నిర్ణయం తీసుకున్నది కాంగ్రెస్ అగ్రనాయకత్వం. దానికి ఒక వారం ముందుగా మాత్రమే మునిసిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. మొత్తం పార్టీ నాయకత్వం అంతా హైదరాబాదులో వున్నప్పుడు ఎన్నికల ఫలితాలు వికటించి, ప్రతిపక్షాలు సవాలు ప్రకారం ప్రభుత్వం దిగిపోవాలన్న వుద్యమం చేపడితే చాలా సంకట పరిస్థితి ఎదురౌతుంది. ఇవన్నీ ఏ మాత్రం ఆలోచించకుండా అంత సంచలనాత్మక ప్రకటన చేశాడు రాజశేఖరరెడ్డి గారు.

ఒకవేళ ఆయన ఆత్మవిశ్వాసానికి తగినట్లుగా ఆ ఎన్నికలలో విజయం సాధించడం జరిగితే మాత్రం, రాజశేఖర రెడ్డి కీర్తి ప్రతిష్టలు అనూహ్యంగా పెరిగిపోతాయయన్నది నిజం. ఎఐసిసి సమావేశాలు జరిగే సమయంలో ఆ ప్రతిష్ట పెంపుదల పార్టీ లోపల బయట కూడా ఆయన్ను ఆకాశంలో నిలబెడుతుంది. ఆ మంచే జరగాలని ఆకాంక్షిద్దాం.

గూడూరులో గడబిడ

5వ పేజీ తొరవ

పార్టీలోనూ వర్గపోరు తప్పడం లేదు. ఏదెలా వున్నా అభ్యర్థుల భవితవ్యం మరో రెండు రోజులలో తేలనుండడంతో వివిధ పార్టీలలో వర్గపోరు తారాస్థాయికి చేరడం ఖాయం. పార్టీ టిక్కెట్టు కోసం ఆరాటం, ఎన్నికలలో గెలుపు కోసం పోరాటం, ఆపై పదవి కోసం ఉబలాటంతో పార్టీల నాయకులంతా బిజీ.

బోగోలులో కీచకుడు

బోగోలులో మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించే కీచకుడొకరు బయలుదేరాడు. దళితవాడకు చెందిన షరీ భానుతేజకు ఒంటరిగా మహిళలు కనపడితే పదలి పెట్టడు. వారిపై అఘాయిత్యానికి పాల్పడుతాడు. గత నెలలో ఇక్కడి పొలాల్లో పశువులు మేపుకొంటున్న మహిళపై అత్యాచారం చేయ ప్రయత్నించాడు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చారు. బెయిల్‌పై బయటకు వచ్చిన భానుతేజ బుద్ధిగా వుండక 27తేది బోగోలులోని తన ఇంట్లో స్నానం చేస్తున్న మహిళపై అత్యాచారయత్నం చేయ బోయాడు. ఆమె పెట్టిన కేకలకు చుట్టుప్రక్కల జనం వచ్చి పట్టుకొని మళ్లీ పోలీసులకు అప్పజెప్పారు. భానుతేజకు ఇటువంటి పనులు మామూలట. ఇప్పటికే పలువురు మహిళల పట్ల అసహ్యంగా ప్రవర్తించినట్లు చెబుతున్నారు. అయితే పరువుకు వెరచి ఈ విషయాలను బయటకు చెప్పుకోవడం లేదు. ఈ కీచకుని పట్ల పోలీసులు కఠిన వైఖరి ప్రదర్శించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆగ్రహం

మొదటి పేజీ తొరవ

వున్న కార్యకర్తలను వారు నిలువరించలేక పోవడంతో సులభంగా గేటు తోసుకుని లోపలకే వచ్చే వీలు కల్గింది. దాదాపు ముఖ్యమంత్రి కార్యాలయ భవనం కారు పార్కింగ్ దగ్గర వరకు వచ్చేశారు వారు. ఇంత తీవ్రమైన భద్రతా లోపానికి తమకు ఇంటెలిజెన్స్ నుంచే ఎటువంటి సంకేతాలు రాకపోవడమే కారణమని పోలీసు ఉన్నతాధికారులు ఆరోపిస్తున్నారు. వారు ఆ విషయం ముఖ్యమంత్రికి కూడా చెప్పారట. నరిసిరెడ్డి హత్య విషయంలోనే ఇంటెలిజెన్స్ చీఫ్ అరవిందరావు మీద గుర్రుగా వున్న ముఖ్యమంత్రి ఈ సంఘటనతో ఆయన్ను ఆ పదవి నుంచి తప్పించాలని నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మునిసిపల్ ఎన్నికల తర్వాత ఆ బదలీ కార్యం జరగవచ్చు.

అయితే పోలీసు శాఖలో అరవింద రావుకు మంచి పేరు వుంది. నిజాయితీపరుడే కాక, సమర్థుడుగా కూడా ప్రశస్తి సంపాదించుకున్న వారాయన. నక్సల్స్ అణచివేత చర్యలలో ఆయన చాలా కీలక పాత్ర పోషిస్తున్నారు. జనశక్తి దళాన్ని నిర్వీర్యం చేయడంలో కానీ; మావోయిస్టులను తరచూ అదురుబెట్ట కొట్టడంలో కానీ అరవిందరావు మేధోశక్తి ఫలితమే నన్నది పోలీసు వర్గాలు గొప్పగా చెప్పుకునే వార్తలు. నక్సల్స్ సమాచార వ్యవస్థను పసిగట్టి, వాటి ద్వారానే వారి పోవిడీ తీయడంలో ఆయన అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నారని; సెల్‌ఫోన్, వైర్‌లెస్ సంకేతాలను సంగ్రహించేందుకు ఇంటెలిజెన్స్ కార్యాలయంలో ఆయన ఏర్పరచిన ఎలక్ట్రానిక్ వ్యవస్థ దేశంలోని అత్యాధునికమైనదని చెప్తారు. అటువంటి సమర్థుడైన అధికారిని సెక్రటరియేట్ గేటును కార్యకర్తలు తోసివేశారు అన్న కుంటి సాకుతో బదలీ చేయజూడడం ముఖ్యమంత్రి చేస్తున్న తప్పు అన్న అభిప్రాయం కూడా పోలీసు వర్గాలలో విన్పడుతున్నది.



జిమ్‌కైతు జీవప్రదాత స్వర్గీయ నెల్లూరు శ్రీరామమూర్తి మనుమడు, అసిస్టెంట్ మేనేజింగ్ ఎడిటర్ నెల్లూరు యామినీ చంద్ర కుమారుడు హర్షవర్ధన్; చెన్నైవాసి బి.వి.రెడ్డి కుమార్తె రమ్యల వివాహం ఆగష్టు 28తేది చెన్నై పార్క్ షెరటాన్ హోటల్‌లో జరిగింది.





ఈశాన్యంలో నిర్మాణాలు!

జి.ప్రసాదు తిరుపతి

* ఈశాన్యంలో నిర్మాణాల వల్ల ఏం జరుగుతుంది. మా ఇంట్లో ఈశాన్య నిర్మాణం వుంది?

రేణిగుంట పట్టణంలో కాళహస్తి ప్రధాన బాటలో ఎడమవైపు ఒక ఇంటికి, ఈశాన్యంలో సెప్టిక్ ట్యాంకు వుంది. ఆ యిల్లు శిథిలావస్థలో వుంది. ఒకసారి చూడండి.

వై.రమణారెడ్డి పాకాల

* మా ఫ్యాక్టరీకి ఈశాన్యం పెరిగింది. 1998లో నిర్మాణం – ఈ మధ్య నష్టాలు బాగా పెరిగిపోయాయి.

మీ ఊరికి కొద్ది దూరంలో నేంద్ర గుంటకు సమీపంలో ఓ ఫ్యాక్టరీ ఈశాన్యం పెరిగి ఎట్లా శిథిలమైపోయిందో చూడండి. ఈశాన్య నిర్మాణ రీత్యా పెరగకూడదు!

పి.కావేరి నెల్లూరు

* మెట్లు ఇంట్లో పెట్టుకుంటే తప్పా? మా యింట్లో తూర్పు వైపు మెట్లున్నాయి.

అంతర్మెట్లు దక్షిణ, పశ్చిమాల్లో వుండాలి. అదీ నైరుతి వాయువ్యాల్లో రాకూడదు. తూర్పు, ఉత్తరాలు నిషిద్ధం.

హెచ్.కల్యాణి బెంగుళూరు

* మా యింటి లోపాలు తెలియజేయండి. ప్లాను, ఏరియల్ ఫోటో పంపిస్తున్నాను.

మీకు పశ్చిమ నైరుతి వీధి పోటుంది. ఈశాన్యంలో కారు షెడ్డు షట్టర్ వేయడం వల్ల 'ఈశాన్య మూత దోషం' అవుతుంది.

పి.పరశురాం బాక్రాపేట

* మా యింట్లో పడమర, దక్షిణంలో పశుశాల వుంది? సరైందేనా?

పశువుల శాల మీ యింట్లో సరైనది కాదు. పశువులు ఉత్తర, పశ్చిమం కార్నర్‌లో వుండాలి.

జి.కల్యాణిమనోహర్ గూడూరు

* మంది ఆహారం కూడా 'విదిశల్లో' తింటే వంటపట్టదా?

దిక్కులు, వాతావరణం ఆరోగ్య సూత్రాలే. మీరు తూర్పు, ఉత్తరాలు తిరిగి భోజనాలు చేయండి.

ఎ.లక్ష్మీలావణ్య సూళ్లూరుపేట

* 'అశ్వత్థ వృక్షం' పూజ వల్ల ఎట్లాంటి ఫలితాలు కలగదం లేదు?

ఈశాన్యంలో ఏ వృక్షమూ వుండ కూడదు. వాటి పూజలు కూడా ఫలించవు. ఇంట్లో 'అశ్వత్థ' వృక్షం వుండకూడదు.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 2338159

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.



నెల్లూరు 47వ డివిజన్‌లో బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేయను ఊరేగింపుగా వెళ్తున్న క్యూర శ్రీనివాసులు

మన్మథ అధికారి

5వ పేజీ కొరవ

వలస వెళ్లి సంపాదిస్తేనే జీవించగల్గుతున్నారన్నది అందరికీ తెలిసిన సత్యం. అయితే శ్రీశైలం నుంచి తెలుగుగంగ, బ్రహ్మంగారిమఠం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ల మీదుగా వచ్చే వరదనీటిని ఉదయగిరి నియోజక వర్గంలోని చెరువులకు మళ్లించేలా కాలువలు తవ్వితే తమ బిడ్డల జీవితాలైనా మెరుగవుతాయని ఈ ప్రాంత అన్నదాతలు ఆశ పడుతున్నారు. కడప జిల్లాలో సాగునీటి వనరుల సద్వినియోగం కావటానికి 3500కోట్ల రూపాయల వ్యయ మయ్యే ఒక ప్రత్యేక పథకం త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించనున్నారని పత్రికల్లో ఇటీవల వార్తలు రావడంతో ఆ పథకం తమపాలిట కల్పతరువు కానున్నదని రైతులు సంబరపడుతున్నారు. నెల్లూరు – కడప జిల్లా సరిహద్దుల్లో వున్న పెదపోలుకుంట గ్రామం వరకు బ్రహ్మంగారిమఠం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా సాగునీటిని తరలించి, ఓబులం కెనాల్ ద్వారా ఈ ప్రాంతంలోని 17వేల ఎకరాల భూములకు సాగునీరందించాలనే ప్రతిపాదన చాలాకాలం నుంచి పెండింగ్‌లో వుండగా ముఖ్యమంత్రి వైఎస్ రాజకీయ నాయకులు, ఇంజనీరింగ్ నిపుణులను వెంట బెట్టుకొని ప్రతిపాదిత ఓబులం కెనాల్ ప్రాంతాన్ని పరిశీలించారు. వీరి అంచనా ప్రకారం తగు మోతాదులో నీరందితే ఓబులం కెనాల్‌ను ఉదయగిరి ప్రాంతానికి విస్తరించి ప్రతి ఎకరానికి సాగునీరు పారించే సౌలభ్యం వుంది. ఒకవేళ నీటి వనరులు చాలవనుకుంటే కొన్ని చెరువులకైనా ఆ కాలువ ద్వారా నేరుగా నీటిని తరలించి ఆయా గ్రామాల్లో ఆయకట్టు భూములకు సాగునీరందించవచ్చు. అయితే ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చాలంటే పై స్థాయిలో గట్టి ప్రయత్నం జరగాల్సి వుంది. ఇందుకోసం అఖిలపక్షం ఏర్పడి అన్నివైపుల నుంచి వత్తిడి పెంచి ప్రభుత్వం ద్వారా మంజూరు సాధించుకోవాల్సి వుంది. ఆ దిశగా ఇప్పటికే పలువురు రైతు నేతలు పావులు కదుపుతున్నారు.

అభ్యర్థులు

5వ పేజీ కొరవ

కూర్చోను ఎమ్మెల్యే పార్వతమ్మతో పాటుగా, కలికి యానాదిరెడ్డి ఆశీస్సులు కూడా కావాల్సి వుండటంతో, వీరికి ఇంకా ఎటువంటి గ్రీన్ సిగ్నల్ లభించడం లేదు. 15 ఏళ్లకు పైగా కావలి మునిసిపాలిటీపై 'జీవించిన' యానాదిశెట్టి ప్రస్తుతం విచిత్ర పరిస్థితిలో వున్నారు. మునిసిపాలిటీకి పోటీచేసి వుపయోగం లేదు. అలా అని పోటీ చేయకుండా మునిసిపాలిటీ నుంచి తప్పుకోనూ లేరు. రాజకీయాల నుంచి విరమించలేక సతమతమై పోతున్నారాయన.

అభివృద్ధిని చూసి ఓట్లేయమంటున్న దేశం

మీరు నడుస్తున్న సిమెంటు రోడ్లు ఎవరు వేశారు? మీ కొళాయిల్లోకి త్రాగు నీరు ఎవరి వల్ల వచ్చింది? మా పార్టీ అధికారంలో వున్నప్పుడు ఈ సౌకర్యాలు కల్పించబడ్డాయి. కనుక మా పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓట్లేయమని గూడూరు మాజీ మునిసిపల్ ఛైర్మన్ సునీల్‌కుమార్ ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి నిరోధకులకు ఓట్లు వేసి మోసపోవద్దంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శిలాఫలకాలు వేయడం తప్ప, మునిసిపాలిటీ అభివృద్ధికి చేసిందేమీ లేదని, ప్రస్తుతం వారు వేసిన శిలాఫలకాలు కూడా మాయమయ్యాయని, ప్రధానంగా చల్లకాలువ వద్ద వేసిన శిలాఫలకాలు ఎక్కడకు పోయాయో చెప్పాలన్నారు. ప్రజలు తమ అభివృద్ధి కార్యక్రమాలకు స్పందిస్తే గూడూరులోని 33 వార్డులలో గెలుపు తమదేనని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.



శ్రీకాళహస్తిలోని ది రిపబ్లిక్ క్లబ్ తరపున నెల్లూరులోని చిన్నారి హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ డెవి.రత్నంకు 10వేల రూపాయల విరాళాన్ని అందిస్తున్న మారంరెడ్డి రామసుబ్బారెడ్డి.

వేదాంతాచార్యుల 'ఆర్ణవం' నీవు పూర్ణమే!

నిన్ను నీవు తెలుసుకోవడం. ఆత్మ పరిశీలనం, పరిశోధన చేసుకోవడం 'తత్త్వమసి'!

శరీర, ఆత్మ స్థితుల బాహ్య ఆలోచన, నేటి జనజీవితం. అందువల్లే జనంలో అహంకార, స్వార్థం వంటి అరిషడ్వర్గాలు పురివిప్పి ఆడుతుంటాయి. శరీరం, ఆత్మ స్థితులు అంతరాంతరాల్లోకి తొంగి చూడటం నిన్ను నీవు తెలుసుకోవడం! అది అద్వైత, వేదాంతాచార్యులు చేస్తున్న పని. ఒక్క మాటలో చెప్పాలంటే 'తత్త్వమసి' (Learn and define your self) నిరహంకారాన్నీ, ఆత్మజ్ఞానాన్నీ ఇస్తే, బాహ్య స్మృతి అజ్ఞానాన్నీ, దిగుజారుడుతనాన్నీ ఇస్తుంది.

మనకు కనిపించేది, తెలిసేది కేవలం బిందువు! కనిపించనది, తెలియనిది ఓ సింధువు (Ocean) ఈ స్థితిని ప్రస్ఫుటించిన అద్వైత, వేదాంత గ్రంథం 'నీవు పూర్ణమే!' (నీవు బ్రహ్మమే)! రచయిత పూజ్యులు స్వామి దయానంద సరస్వతి (In English), తెలుగు అనుసరణ శారదా కుమార్.

వేదాంత పరంగా, జీవిత సత్యాలను ఆవిష్కరించిన అద్భుత గ్రంథమిది. మెట్ట వేదాంతం కాదు శిష్ట వేదాంతమిది.

శ్రీదయానంద 'You are the whole' అను ఆంగ్ల పుస్తకానికి సరళానువాదమిది.

శ్రీవారు ప్రవచించిన తొమ్మిది (9) వేదాంత ధర్మాలను సరళ సుందరంగా ఆవిష్కరించారు శారదాకుమార్.

శ్రీదయానంద సరస్వతి సంక్లిష్టమైన వేదాంత రహస్యాలను సుగమంగా బోధించగలరు. వారు కోయంబత్తూరు 'అనైకట్టి'లోనూ, రుషికేష్‌లోనూ, అమెరికా, పెన్సిల్వేనియా రాష్ట్రంలోని 'సాలోర్స్‌బర్గ్' లోనూ ఈ వుద్దేశ్యంతోనే, సువిశాలమైన ఆశ్రమాలు స్థాపించారు. 'పూర్ణమదః పూర్ణమిదం' అను ప్రార్థనా శ్లోకం ఈ పుస్తక వస్తువుకు 'మాతృక'.

ఇందులో మొత్తం తొమ్మిది ప్రవచనాలున్నాయి. తొమ్మిది ప్రవచనాల్లోనూ, అంతర్గీన సూత్రాలున్నాయి. అవి ప్రబోధిస్తాయి. ప్రబోదార్థాన్ని విశ్లేషిస్తాయి.

ప్రవచనం-3లో స్వామీజీ ఇక్కడ సర్వమూ 'దత్త'మైనది (Given) ఇక మనం గర్వపడేందుకేమీ లేదు అంటారు. లోతుగా ఆలోచిస్తే ఏం సాధించామని గర్వించాలి అనిపిస్తుంది.

ఆ ప్రవచనంలోనే 'ఒక రాయిని గురించి చెప్పాలంటే, మనం వెంటనే చెబుతారా, అదే రాయిని ప్రశ్నించామనుకోండి నా కథ చెప్పడానికి కనీసం వంద సంవత్సరాలైనా పడుతుంది. కోట్ల సంవత్సరాల వయసు నాది' అంటుందట. ఎంతటి వ్యంగ్యమో చూడండి.

ప్రవచనం:5లో ఈ దృష్టిలోని చాలా అంశాలపై ప్రశ్నించినపుడు మానవుల నుంచి 'తెలియదనే' జవాబు ఉద్భవిస్తుందన్న విషయాలతో కొన్ని ఉదాహరణలతో స్వామీజీ చెప్పారు. దేవుడు ఈ జగత్తును మూడు వేల సంవత్సరాల క్రితం సృష్టించాడని పాశ్చాత్యులు చెప్పడాన్ని స్వామీజీ సున్నితంగా త్రోసిపుచ్చుతూ "ఇక్కడ నాదొక ప్రశ్న రాక్షసి బల్లుల (Dinosaurs) అస్థి పంజరాలు ఏభై సంవత్సరాల వెనుకటివని తగినంత అధ్యయనం చేసిన తర్వాత నిర్ధారణ చేయబడింది. మరి దాని సంగతేమిటి అంటారు?

పుస్తక సమీక్ష

నీవు పూర్ణమే!

ఆంగ్లమూలం

పూజ్యశ్రీ దయానందసరస్వతి

అనువాదం

శారదాకుమార్

సమీక్షకుడు

పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

ప్రతులకు

శ్రీరామకృష్ణ సేవా సమితి, కాసుఖేల

అగ్రహారం, నెల్లూరు -1.

పుటలు: 100 మూల్యం: ఉచితం

'భగవంతుడు జగద్రూపంగా అభివ్యక్తమై వున్నాడనీ' కర్మ సిద్ధాంత ధర్మంపై ఆధారపడినదనీ, మనం చేసిన పాపాలే మనపాలిట కష్టాలుగా మారుతాయనీ, ఈ పూర్ణ చైతన్యం నుంచి సృష్టి జరగడానికి ఒక శక్తి వుండి తీరాలి అనీ, జగత్ సంపూర్ణం ఈశ్వరుని అభివ్యక్తి అనీ, స్వామీజీ నిర్ద్వంద్వంగా చెబుతారు! ప్రవచనాల్లో వేదాంతపు లోతులున్నాయి. ఆ లోతుల్లో ప్రయాణించగలిగిన వాళ్లకు ఆదో స్వర్గం. సామాన్యులకు ఇది మెట్ట వేదాంతమే! అయినప్పటికీ ఇందులో వస్తు సరళత, భావ సరళత వుంది కాబట్టి సామాన్యులకు సైతం ఇది అవగతమవుతుంది.

ఈ పుస్తకాన్ని రాసి స్వామి దయానంద భగవత్పాదకు పాత్రులైతే దాన్ని సరళానువాదం చేసి స్వామీజీ అనుగ్రహానికి భగవతి శారదాంబ ఆశీస్సులకు శారదాకుమార్ పాత్రులయ్యారు.

సినిమా

శ్రమైక జీవన సౌందర్యం

అపరిచితుడు చిత్ర దర్శకుడు శంకర్ ఇంట్లో దిగ్నిటీ ఆఫ్ లేబర్‌కు పెద్ద పీఠ వేశాడు. దర్శకునిగా కోట్లాది రూపాయలు శంకర్ పారితోషికం తీసుకొంటున్నా ఆయన పెద్ద తమ్ముడు శ్రీధర్ చెన్నైలో ఆటో నడుపుకొంటుంటాడు. మరో తమ్ముడు సినిమా షూటింగులకు సంబంధించిన కార్లకు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అంతేకాదు, శంకర్ మేనమామ కొడుకు చెన్నైలో పేరొందిన శరవణ స్టోర్స్‌లో 800 రూపాయల నెల జీతానికి

శంకర్ కుటుంబం ఆదర్శప్రాయం

కాయకష్టం చేస్తున్నారు. శంకర్ ఉన్నత స్థితిని చూసి వాళ్లేమీ కుళ్లుకోవడం లేదు. ఎవరి విద్యకు, మేధస్సుకు తగిన జీవితమే మాకు దొరికిందంటున్నారు.

యువ హీరోలతో రంభ

రెండేళ్ల క్రితం 'శ్రీరామచంద్రులు' చిత్రంలో కనిపించాక మళ్లీ కానరాని హీరోయిన్ రంభ తాజాగా రెండు తెలుగు సినిమాల్లో నటిస్తోంది. అందులో ఒక సినిమాలో ఇంతదాకా కెమెరా ముందు నిల్చొని ఇంజనీరింగ్ స్టూడెంట్ శరత్‌తో చేస్తున్నది. మరోచరిత్ర అనే మరో సినిమాలో 'సంపంగి' ఫేమ్ దీపక్ సరసన నటిస్తోంది. తెలుగువాళ్లు నన్నెప్పుడూ ఆదరిస్తూనే వున్నారు. ఆ

తరువ 11వ పేజీలో


రజినీ ఇక తాతయ్య

తమిళచిత్ర పరిశ్రమలో రజనీకాంత్‌కు వున్న ఫాలోయింగ్ గూర్చి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. తెరమీద ఎంత కుత్రతనంగా హీరోయిన్‌ను ఎత్తికుదేసినా... ఒకేసారి పాతిక మంది రౌడీల్ని ఫట్‌ఫట్ లాడించినా ఈ హీరోయిజాన్ని అంతా భుజాలకెత్తుకుని ఊరెగించడం ఆయన అభిమానులకే చెల్లిందనాలి. కేవలం మాసే కాదు... క్లాస్ కూడా ఆయన స్టయిల్‌కి ఆహా అంటూ

జీర్ణించుకోలేని అభిమానులు

తలాడించేస్తారు. ఇటీవల రజనీకాంత్ తన కూతురు ఐశ్వర్యని మరో యువ కథా నాయకుడు ధనుష్‌కిచ్చి పెళ్లి చేశారు. తండ్రిగా ఇద్దరాడపిల్లల్లో ఒక కుంపటిని గుండెల మీంచి దించేసుకున్నాడు. ఇప్పుడామె కడుపులో నలుసు పడింది. ఐశ్వర్య గర్భవతి. ఈ

తరువ 11వ పేజీలో



'ఒక్కడే' చిత్రంలో సంతోషిణి, శ్రీహరి.

ఓహో! నేహా శృంగారం

తాను నటించిన మొట్ట మొదటి చిత్రం ఖయామత్‌తోనే నేహాధూపియా బికినీ బేబిగా గుర్తింపు తెచ్చుకొంది. ఆ తర్వాత సెక్స్‌వర్కర్‌గా నటించిన 'జూలీ' చిత్రంలో సెక్స్‌బాంబ్ ఇమేజ్‌ను సొంతం చేసుకొంది. ఇటీవల విడుదలై పీషా' చిత్రంలోనూ నేహా అందాలు ప్రేక్షకుల మతిని పోగొట్టాయి. ఇక ఇప్పటి వరకు నేహా నటించిన చిత్రాలు ఒక ఎత్తయితే తాజాగా నటిస్తోన్న 'హాట్' చిత్రం మరో ఎత్తంటున్నారు. దింట్లో నేహాధూపియా హాట్ హాట్‌గా కనిపిస్తోందట. ఈ చిత్రమే గాక 'బార్' చిత్రంలోనూ నేహా రెచ్చిపోయి నటించిందనే ఊహాగానాలు గుప్పుమంటున్నాయి. వీటికి తోడు 'హాట్' చిత్రం సెన్సార్ సుడిగుండంలో చిక్కుకుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

అలిగిన కరీనా

నీ పెదవి చుంబనం... పబ్లిక్‌గా పావనమంటూ హీరో షాహిద్, కరీనా కపూర్‌ను ముద్దాడిన విషయం ఒక పత్రిక బహిర్గతం చేసింది. ఇంతలా పెనవేసుకుపోయిన ఈ ప్రేమ బంధం ఇటీవల షాహిద్ చర్యతో కొంచెం పట్టు సడలినట్లు కనిపిస్తోంది. ఇటీవలే షాహిద్ మరో తారతో కలిసి ఒక వేడుకలో కనిపించాడు. దీంతో అందరూ చెవులు కొరుక్కున్నారు. ముంబై సమీపంలోని ఓ వరల్డ్ క్లాస్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవానికి షాహిద్ మరో తార అమృతారావుతో కలిసి వెళ్లి చిరునవ్వులు చిందిస్తూ మీడియా కంట బడ్డాడు. విరిద్దరూ ఈ కార్యక్రమమంతా చెట్టాపట్టాలేసుకొని తిరిగారట. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ ఇద్దరు తారలు ఒకేసారి కెరీర్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచీ సెంటిమెంటల్‌గా షాహిద్‌కు అమృతతో కలిసి చేసే పనులు అచ్చి వస్తున్నాయట. ఇది తెలిసిన దంతవైద్యులు కూడా తమ క్లినిక్ ప్రారంభోత్సవానికి పిలిచారు. తన బాయ్‌ఫ్రెండ్ మరో తారతో కలిసి తగుదునమ్మా అని చక్కర్లు కొడుతుంటే కరీనాకు కంపరంగా అనిపించింది. వెంటనే షాహిద్ మీద అలిగేసింది.

పేచీల కోరు ప్రియాంక చోప్రా

తోటి తారంతో గొడవ పెట్టుకొనే తారగా అమీషా పటేల్ పేరుగాంచింది. ఇప్పుడా పేరు సొంతం చేసుకోవాలని ప్రియాంక చోప్రా ఉవ్విళ్లూరుతున్నట్లుంది. మొదటగా 'కోయీ మిల్‌గయా' షూటింగులో వెటరన్ తార రేఖతో ఆమె గొడవ పడిందనే సంగతి బయటకు పొక్కింది. ఐశ్వర్యరాయ్‌తోనూ ఆమెకు పొసగడం లేదు. అందుకే ఆమెకు రావాల్సిన పాత్రలు ఈమెకు, ఈమెకు రావాల్సిన పాత్రలు ఆమెకు వస్తూ పోతున్నాయి

సాటి తారలకు హడల్

మ్యూజికల్ చైర్స్ మాదిరిగా. తాజాగా ప్రియాంక విరోధుల జాబితాలో మల్లికా షెరావత్ చేరింది. 'డాన్' రీమేక్‌లో షారూఖ్ సరసన నటించే అవకాశం పొందిన ప్రియాంక, అందులో ఒక పాత్రను మల్లిక చేజిక్కించుకోవడంతో అభద్రతగా ఫీలయ్యిందనీ, ఆమె వల్లే మల్లిక ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకుందనీ వదంతులు గుప్పుమన్నాయి. మల్లిక ఎందుకూరుకుంటుంది. ప్రియాంకతో ముఖాముఖి తలపడేందుకే నిర్ణయించుకుంది. అందుకే తను నిర్మించ తలపెట్టిన ఒక సినిమాలో ప్రియాంకను ఎంచుకున్న సుభాష్‌ఘాయ్, ఇప్పుడు ఆమె స్థానంలో మల్లికను తీసుకున్నాడు. తన ధోరణిని మార్చుకోక పోతే ముందు ముందు ప్రియాంక గడ్డు రోజుల్నే ఎదుర్కోవాల్సి రావచ్చునని బాలీవుడ్ జనాలు భావిస్తున్నారు.

బామ్మ పాత్రలో కుష్బూ

కథానాయిక పాత్రల్నుంచి తప్పుకొన్నాక హీరోయిన్ల వదిన, అక్క, కుర్ర హీరోలకు తల్లిగా పెద్దరికం పాత్రల్లోకి మారిపోతుంటారు. కానీ కథానాయిక కుష్బూ మాత్రం ఇప్పుడొక కన్నడ చిత్రంలో బామ్మగా అవతారం ఎత్తింది. దక్షిణాది భాషా చిత్రాల్లో కథానాయికగా అభిమానుల్ని నిద్రకు దూరం చేసిన కుష్బూ... బామ్మ పాత్ర వేయడానికి సంకల్పించడం అందరినీ ఆశ్చర్యానికి

మ్యూజిక్‌లో మ్యాజిక్

గురిచేసింది. మ్యూజిక్ అనే ఈ కన్నడ చిత్రానికి దినేష్‌బాబు దర్శకత్వం వహించాడు. కన్నడలో మొదటిసారిగా డిజిటల్ ఫార్మేట్‌లో రూపొందిన ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కూడా ఈయనే. ఈ చిత్రం ఒక బామ్మ చుట్టూ తిరిగే కథతో తయారైంది. ఇందులో కీలకపాత్ర కుష్బూదే కావడంతో ఈ పాత్ర పోషణకు ఒప్పుకొంది.

బిపాసనమ్మకం

జిస్మ్ చిత్రంతో స్క్సీషో చిత్రాలకు నాంది పలికిన బిపాసబసు ఆ తర్వాత నటించిన ఏ చిత్రం కూడా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఆమె ప్రియుడు జాన్ అబ్రహాంతో కలిసి నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో బిపాస జోరు తగ్గిందనే పుకార్లు బాలీవుడ్‌లో షికార్లు చేస్తున్నాయి. అయితే తాజాగా నటించిన 'బర్సాత్' చిత్రం తన కెరీర్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందనే నమ్మకం వుందంటుంది. అవకాశాలు తగ్గాయన్న దానిపై కామెంట్ చేయమంటే, ఒడిదుడుకులు ఎవరికైనా సహజమే. ఇప్పుడు స్టార్ హీరోయిన్లుగా చెప్పుకుంటున్న చాలామంది కెరీర్ ప్రారంభంలో దెబ్బలు తిన్నవారేనంటూ తనని తాను సమర్థించుకొంది.

ఆంధ్రుడు అధ్వాన్నంగా ఉన్నాడు

"ఆంధ్రుడు" చిత్రం బీహార్ నేపథ్యంలో నడిచే ప్రేమకథతో రూపొందింది. సురేష్ అనే ఆంధ్రుడు ముఖ్యమైన ఒక కారణంతో బీహార్ చేరుకొని అక్కడ పెరిగి పోతున్న దుర్మార్గాలను, రాజకీయ దౌర్జన్యాలను అణగదొక్కి ఆంధ్రుల ప్రతిభను చాటుతాడు. ఇంతకు ముందు కొన్ని చిత్రాల్లో ఆంధ్ర యువకులు ఇతర రాష్ట్రాల్లో ప్రవేశించి అరాచకాలను అరికట్టి ఆంధ్రుల పవిత్రతను ప్రకటించడం జరిగింది. అందువల్ల ఈ అంశం కొత్తదేమీ కాదు. ఈ పాత విషయంతో ఈ చిత్ర దర్శకుడు పరుచూరి మురళి కథ వ్రాశాడు. తన ప్రియురాలి కోసం సురేష్, బీహార్ చేరుకుంటాడు. కథ అసహజ వాతావరణంలో సాగుతుంది. సాగదీసినట్టుగా తోస్తుంది. ముందుకు తోసే సన్నివేశాల్లో బలం లేదు. రమేష్, గోపి, స్వామీజీ, విజయ్ వ్రాసిన సంభాషణల్లో సత్తా లేదు. అందువల్ల సన్నివేశాలూ, పాత్రలూ నీరస రూపం దాల్చాయి.

సురేంద్ర (గోపీచంద్) ఆంధ్రలో పుట్టి పెరిగినవాడు. సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

అతన్ని వరిస్తుంది. ఎస్పీగా పనిచేస్తున్న సిన్హా (మల్హోత్రా) కూతురు అర్చన (గౌరీ పండిట్), సురేంద్ర తండ్రి (కె.విశ్వనాథ్) వద్ద సంగీతం నేర్చుకునేందుకు వస్తుంది. సురేంద్ర, అర్చనను ప్రేమిస్తాడు. ఆమె తన ప్రేమను పూర్తిగా వ్యక్తం చెయ్యదు. ఎస్పీ చెల్లెలు బీహార్ రాజకీయ వేత్త (సాయాజీ షిండే)ను వివాహం చేసుకుంటుంది. కొన్ని కారణాల వల్ల బీహార్ రాజకీయవేత్త, ఎస్పీని దూరంగా వుంచుతాడు. చెల్లెలు మాత్రం ఎస్పీ పట్ల ఆప్యాయంగా వుంటుంది.

బీహార్ రాజకీయవేత్తకు ఒక కుమారుడున్నాడు. రాజకీయవేత్త, అతని కుమారుడు స్వార్థపరులు, దుర్మార్గులు. వారి దెబ్బకు బీహార్ హడలిపోతూ వుంటుంది. తన అన్న ఎస్పీ కూతురు అర్చనను తన కోడలిగా చేసుకోవాలనుకుంటుంది ఎస్పీ చెల్లెలు.

ఎస్పీ ఇంట్లో దొంగతనం జరుగుతుంది. వజ్రాల నెక్లెస్ పోతుంది. దాని కోసం గాలిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టరు సురేంద్రను దొంగగా భావించి అతన్ని పిస్టల్‌తో కాలుస్తుంది అర్చన. తనపిస్టల్ పేలి ప్రమాదవశాత్తు తనకు తగిలిందని చెప్తాడు, అర్చన మీదికి నేరం రాకుండా సురేంద్ర. దానికి కారణం అర్చన అంటే సురేంద్రకు ప్రాణం.

ఎస్పీ సిన్హా బీహార్‌కు బదలీ అవుతాడు. అతనితో కూతురు అర్చన కూడా

తరువ 11వ పేజీలో

మనీషా స్నేహనిషా

నేపాలీ సుందరి మనీషా కొయిరాలాకు స్నేహితులంటే చాలా ఇష్టమట. హీరోయిన్‌గా బిజీగా వున్నా, తన చిన్ననాటి ఫ్రెండ్సందరితోనూ ఇప్పటికీ ఆమె ఫోన్లు చేసి మాట్లాడుతుంటుంది. మనీషా ఇల్లు ఎప్పుడూ ఆమె ఫ్రెండ్స్‌తో బిజీగా వుంటుంది. పార్టీలు, విందులు, వినోదాలతో ఇల్లంతా సందడే సందడి. తనకెప్పుడైనా ఆవేదనగా, ఆందోళనగా అన్పిస్తే ఫ్రెండ్స్‌తో టైమ్‌స్పెండ్ చేస్తుంది. దీంతో తన వత్తిడంతా మటుమాయమవుతుందంటుంది. జీవితంలో ఏం సాధించామనే దానికన్నా ఎంతమంది స్నేహితుల్ని సాధించామనేదే తనకు ముఖ్యమంటుంది. అందుకే కాబోలు మనీషా బాయ్‌ఫ్రెండ్స్‌తో కూడా హ్యాపీగా తన ఫ్రెండ్‌షిప్‌ను కొనసాగిస్తుంది. మనీషా... మజాకా.

యూత్‌ను చూసే ఫ్యాషన్

హీరో నాగార్జున నిత్యం ఫ్యాషనబుల్‌గా వుంటారు. ఇదెలా సాధ్యమని ఆయన్ను అడిగితే ఎక్కువగా బయట

తరువ 11వ పేజీలో

CAR ZONE
మీ కార్లకు కావల్సిన A to Z ఎక్సెసరీస్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సరసమైన ధరలకే లభించును.
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

వారఫలాలు

తేది 3-9-2005 నుంచి 9-9-2005 వరకు మీనంలో రాహువు; మేషంలో కుజుడు; కర్కాటకంలో శని; సింహంలో రవి, బుధులు; కన్యలో కేతు, గురు, శుక్రులు; 6తేది నుంచి తులలో శుక్రుడు; సింహ, కన్య, తుల రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం



(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

వృత్తి, ఉద్యోగాలలో శ్రమ, అధికారుల వత్తిడి ఎక్కువగా వుంటుంది. కొద్ది పాటిగా రుణాలు అవసరాలకు చేస్తారు. ఆర్థిక స్థితి సామాన్యంగా వుండి, ఆదాయ వ్యయాలు సమానంగా వుంటాయి. స్థలాలు, పెట్టుబడుల విషయంలో నష్టం జరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. విద్దలకు విద్యాభివృద్ధి, ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత వుంటుంది. రాజకీయ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. హామీలు నిలబెట్టుకోలేరు. వ్యాపారాభివృద్ధికి ప్రయత్నాలు బాగుంటాయి. అనుకున్న పనులకు ఆటంకాలు తప్పవు. వత్తిడి వుంటుంది.


వృషభం



(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

ఆర్థిక స్థితి బాగున్నా అసంతృప్తి తప్పదు. కుటుంబ సభ్యులకు కొద్దిపాటి ఆరోగ్య లోపముంటుంది. వారాంతంలో మీకు శ్వాసకోశ, శిరస్సంబంధిత రోగ బాధలుంటాయి. అనుకున్న పనులు నిరాటంకంగా జరుగుతాయి. పనుల వత్తిడి ఎక్కువగా వుంటుంది. ఉద్యోగులను అధికారులు పనులకు బాగా ఉపయోగించుకొంటారు. విద్యార్థులకు మంచి అభివృద్ధి ప్రయత్నాలుంటాయి. సహచరులతో అభిప్రాయ భేదాలుంటాయి. రాజకీయ ప్రాబల్యానికి అడ్డంకులుంటాయి. కొంత రుణం తీరుస్తారు. గృహ రిపేర్లు వంటివి జరుగుతాయి.

మిథునం



(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలోని వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థికంగా పెరుగుదలకు రుణాలు పొందుతారు. స్థిరాస్తులు, పెట్టుబడుల వల్ల లాభాలుంటాయి. అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలు బాగా ముందుకు సాగుతాయి. అధికార వర్గ సహాయం ఉద్యోగులకు బాగుండి అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు. పలు కుబడికి, ఆడంబరాలకు ఖర్చు చేస్తారు. రాజకీయంగా మీ ప్రయత్నాలకు పోటీ బాగుండి ఆందోళనగా వుంటుంది. క్రయ విక్రయాలలో కొంత ఆలోచన అవసరం. పెళ్లి ప్రయత్నాలు సుముఖంగా వుంటాయి.

కర్కాటకం



(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

పనులను ఓర్పు, నేర్పుతో సాధించుకోవాలి, లేకుంటే ఆలస్యమవుతాయి. కుటుంబంలో అనవసర వివాదాలు చోటు చేసుకొంటాయి. దుబారా ఖర్చు కూడా జరుగుతుంది. ఉద్యోగులకు అదనపు బాధ్యతలుంటాయి. అధికారుల సహకారం బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నాలకు మంచి సమయం. ఆదాయం సంతృప్తికరంగా వుంటుంది. బాకీలు చెల్లించడం, వసూలు చేసుకోవడం జరుగుతుంది. వృత్తి, వ్యాపారాలు, పెట్టుబడుల విషయంలో జాగ్రత్త అవసరం. కొత్త వస్తువులు, వాహనాలు, స్థలాలు వంటివి కొనడానికి వీలవుతుంది. రాజకీయ ప్రాబల్యం బాగుంటుంది.

సింహం



(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

కుటుంబ సభ్యుల సహకారంతో పనులు జరుపుతారు. కాని సందేహం, భయం ఎక్కువగా వుంటుంది. పెళ్లి ప్రయత్నాలు అనుకూలంగా వుంటాయి. రావలసిన బాకీలు కొంతవరకు అందుతాయి. ఉద్యోగ బాధ్యతలు పెరిగినా, వ్యవహార సమస్యల నుంచి తప్పించుకొంటారు. అధికారుల సహకారం బాగుంటుంది. రాజకీయ వైభవం బాగుంటుంది. స్థిరాస్తుల వల్ల ఆదాయం బాగుంటుంది. కొత్త వ్యాపార భాగస్వామ్యాలు లభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఇంటర్వ్యూల దాకా వస్తాయి. ఉదరకోశ రుగ్మతలుంటాయి. అప్పులిచ్చే విషయంలో ఆలోచన అవసరం. విద్యా ప్రగతి బాగుంటుంది.

కన్య



(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

ఆదాయం, ఖర్చు సమానంగా వుంటాయి. ఆరోగ్య పరంగా డబ్బు ఖర్చు వుంటుంది. కోర్టు, రాజకీయ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. అధికారుల సహకారం బాగున్నా, ఉద్యోగ విధుల బాధ్యత అదనంగా వుంటుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించడం జరుగుతుంది. ఉద్యోగావకాశాలు బాగుంటాయి. శుభవార్తలు వింటారు. అనుకోకుండా అనారోగ్యం, ప్రమాదాలు గాని జరిగే అవకాశం వుంది. వృత్తి, వాణిజ్యాలలో అవకాశాలు తప్పిపోతాయి. సహచరుల వల్ల సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలి.

పంచాంగం

ముహూర్తాలు

5తేది సోమవారం ప.12.00 నుంచి 1.00 గంట మధ్య వృశ్చిక లగ్నం నామినేషన్లు వేయడానికి అనుకూలం.

8తేది గురువారం ప.10.42 నుంచి 12.50లోగా నూతన వ్యాపారానికి వృశ్చిక లగ్నం.

7తేది వినాయక చవితి, 8తేది రుషి పంచమి వ్రతం.


సెప్టెంబరు తిథులు

భాద్రపద శుక్ల పక్ష

3 శని శ్రాఅమావాస్య రా.11.20గం.ల వరకు
4 ఆది పాడ్యమి రా.1.10గం.ల వరకు
5 సోమ విదియ రా.2.20గం.ల వరకు
6 మంగళ తదియ రా.3.15గం.ల వరకు
7 బుధ చతుర్థి రా.3.32గం.ల వరకు
8 గురు పంచమి రా.3.24గం.ల వరకు
9 శుక్ర షష్టి రా.2.38గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల



(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

అందుకే నిదానంగా ఆలోచించి పనులు చేయాలి. ఉద్యోగ బాధ్యతల వల్ల బాధ పడతారు. అపుడపుడు వత్తిడి పడతారు. కొన్ని పనులలో అనవసర పట్టుదలకు పోయి తగాదాలు వస్తాయి. బంధుమిత్రుల సహకారం బాగుంటుంది. రాజకీయ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. అధికారుల సహకారం బాగున్నా, ఉద్యోగ విధుల బాధ్యత అదనంగా వుంటుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించడం జరుగుతుంది. ఉద్యోగావకాశాలు బాగుంటాయి. శుభవార్తలు వింటారు. అనుకోకుండా అనారోగ్యం, ప్రమాదాలు గాని జరిగే అవకాశం వుంది. వృత్తి, వాణిజ్యాలలో అవకాశాలు తప్పిపోతాయి. సహచరుల వల్ల సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలి. కీయ, కోర్టు వ్యవహారాలు అనుకూలంగా వుంటాయి. ఆదాయ, వ్యయాలు సమానంగా వుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలలో కొద్ది నిరాశ,విద్యా ప్రగతి సరిగా వుండదు. షేర్లు, వ్యాపార భాగస్వామ్యాలు లాభిస్తాయి. సహచరుల వల్ల కొంత చికాకులు ఏర్పడుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

వృశ్చికం



(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అప్పులు తీర్చడం, కొత్త రుణాలు చేయడం గాని జరుగుతుంది. ఆదాయం బాగుంటుంది. అయితే కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. పెళ్లి ప్రయత్నాలలో ఆలస్యం. బంధుమిత్రుల వల్ల మీ పనులు త్వరగా జరుగుతాయి. రాజకీయ వర్గాలకు మంచి ప్రజా అనుకూలత వుంటుంది. క్రయవిక్రయాల విషయాలలో జాగ్రత్త అవసరం. వ్యాపార పెట్టుబడులకు, విస్తరణకు అవకాశాలు బాగుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. కొత్త పరిచయాల వల్ల లాభపడతారు.

ధనుస్సు



(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

చేపట్టిన పనులలో వత్తిడి పెరుగుతుంది. పనులలో ఆటంకాలున్నా అనుకూలంగానే ఫలితాన్నిస్తాయి. ఆర్థిక స్థితి బాగుంటుంది. పెట్టుబడులలో అవకాశాలు, షేర్లు లాభిస్తాయి. స్థిరాస్తుల వల్ల ఆదాయం, అధికారిక ప్రయాణాలు వుంటాయి. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది. రావలసిన బాకీలు, కోర్టు కేసులు సానుకూలమవుతాయి. పెళ్లి పనులు ముమ్మరమవుతాయి. ఎదురు చూసే రుణాలు చేతికందుతాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. బంధుమిత్రుల వల్ల లాభం పొందుతారు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది.

మకరం



(ఉత్తరాషాఢ, 2,3,4పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో గాని, మీ ఆరోగ్య విషయంలో గాని జాగ్రత్త అవసరం. సన్నిహితులే నమ్మకంగా మిమ్మల్ని సమస్యలలో ఇరికిస్తారు. ఆర్థిక స్థితి బాగున్నా కొన్ని అనవసర ఖర్చులు తప్పవు. ఏ పనినైనా జాగ్రత్తగా ఆలోచించి చేయాలి. ఉద్యోగ ప్రయత్నాలలో కొద్ది ఇబ్బందులుంటాయి. పెళ్లి, గృహ నిర్మాణ కార్యాలు సుముఖంగా జరుగుతాయి. వాహనాలు, యంత్రాలతో పనులు చేసేవారు జాగ్రత్త. విద్యావృద్ధి బాగుంటుంది. బంధువర్గంతో వ్యవహారాలు,కోర్టు కేసులు జాగ్రత్తగా నడపాలి.

కుంభం



(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థిక స్థితి అంతంత మాత్రంగా వుంటుంది. రాబడి తగ్గుతుంది. అప్పులు రాబట్టుకోవడంలో ఇబ్బందులుంటాయి. గృహ, వాహన రిపేర్లుంటాయి. మీ పనులన్నీ శ్రమపడితే గాని జరగవు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, అధికారుల సహకారం వుంటుంది. శుభకార్య విషయంలో, క్రయవిక్రయాలలో దృఢమైన నిర్ణయాలు చేస్తారు. విద్యార్థులకు చదువులో శ్రద్ధ తగ్గుతుంది. కొత్త వ్యాపారాలకు, పెట్టుబడులకు ఈ వారం సమయం కాదు. ఉద్యోగ ప్రయత్నాలు కొద్దికాలం వేచి చూడాలి.

మీనం



(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వ్యాపార, పరిశ్రమ రంగాల వారు ఆర్థిక విషయాలలో జాగ్రత్త పడాలి. అధికారుల వల్ల ఇబ్బందులుంటాయి. ఉద్యోగులను అధికారులు బాగా వాడుకుంటారు. ఆర్థిక స్థితి సామాన్యంగా వుండి, ఖర్చులతో సమానంగా రాబడి వుంటుంది. ఉష్ణవాత, కండర సంబంధమైన అనారోగ్య బాధలుంటాయి. వస్తువులు, డబ్బుపరంగా బంధువులు, సన్నిహితులతో విభేదాలు ఏర్పడుతాయి. ఇతరుల వల్ల చిన్న చిన్న సమస్యలు ఏర్పడి తొలగుతాయి. పెళ్లి వంటి శుభకార్య ప్రయత్నాలు నిదానమవుతాయి. పిల్లల నుంచి శుభవార్తలు వింటారు.

జనవాణి

3వ పేజీ కొరవ

గొంతులెండకుండా చేశారు. మరి సర్వేపల్లి ప్రజలు ఏం పాపం చేశారో?

గుడ్లూరివారిపాళెం ఈపూరువెంకురెడ్డి

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

త్రాగుడు : పోలీసుల శ్రద్ధ

నెల్లూరు టౌన్ పోలీసు సబ్ యిన్స్పెక్టర్లు జార్జి, సత్యనారాయణ గారల పోలీసు బృందంతో ఆగష్టు నెలలో జెండా వీధి, చింతారెడ్డిపాళెం, మూలాపేట, నారాయణరెడ్డిపేట, జగదేవిపేట మున్నగు 9చోట్ల దాడులు జరిపి 24 మందిని అరెస్ట్ జేసి, కేసులు బెట్టారు. 23 మందికి శిక్షలు గూడా విధించబడినవి.

పోలీసు శ్రద్ధను ప్రశంసిస్తూ, టవున్‌లో స్పిరిట్, సల్ఫేట్ సారా, జింజర్ల రూపేణా సాగే త్రాగుడు వ్యాపారం మీద గూడా తమ క్రీగంటి దృక్కులు ప్రసరింప జేయమని కోరుతున్నాం.

ఘడియారాల దొంగలు

నెల్లూరు నవాబుపేట ధనలక్ష్మి హోటల్లో 23-7-55తేది రు.130ల విలువ గల ఘడియారాన్ని దొంగిలించి పరారు చిత్తగించిన గజదొంగ, వెంకటగిరి తాలూకా దేవులపల్లి వాసి మాదమాల వెంకటరెడ్డిని, వెంకటగిరి పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు వెంకటేశ్వరరావు గారు అరెస్ట్ చేసి నవాబుపేట పోలీసుకు అప్పగించగా వారు చార్జిషీటు పెట్టారు. ఈ రెడ్డి యిది వరకు 18 కేసుల్లో శిక్షింపబడి యున్నాడట.

కామ దహనంలో గృహ దహనం

గత నెల 20తేది నెల్లూరు నాగుల మిట్ట వాసి కర్తం రంగారెడ్డి గారు, ఆ ప్రాంతం అనుమాల నరసమ్మ ఇంట్లో వున్న ఒక యానాది యువతిని చెరబట్టబోగా నరసమ్మ అడ్డినందుకు నరసమ్మను తీవ్రంగా మర్దించి, ఆమె పూరి కొంపను తగులబెట్టాడనీ, ఫైర్ యింజన్లు వచ్చే టప్పటికే ఆర్పి వేశారనీ వీరిమీద నవాబుపేట పోలీసు కేసు బెట్టింది.

ఈ రెడ్డి యిది వరకొక స్త్రీని చెరచ ప్రయత్నించాడనే నేరంలో ముద్దాయిగా వుండి, కేసు రుజువు గాక విడుదలైన విషయం మీ జ్ఞప్తిలో వున్నదే.

– విమర్శకుడు

కమ్యూనిస్టు చైనాలో అసంతృప్త జ్వాలలు

జులై నెలలో సమావేశమైన చైనా పీపుల్సు నేషనల్ కాంగ్రెస్, ప్రజాస్వామ్య దేశాల్లోని జాతీయ పార్లమెంటుతో సరిసమానమని కమ్యూనిస్టు ప్రపంచంలో విశేష ప్రచారం జరుగుతున్నది. వాస్తవంలో, అది అందుకు పూర్తిగా విరుద్ధమైనది.

ఏ ప్రజాస్వామిక దేశంలో గాని, పార్లమెంటు మంత్రివర్గాలను ఏర్పాటు చేయనూ గలదు, దించివేయనూ గలదు. కాని పీపుల్సు జాతీయ కాంగ్రెసు లక్ష్యాలను గురించి చైనా కమ్యూనిస్టు మనస్సులో ఏ సంశయమూ ఆందోళనా కలుగదు. కమ్యూనిస్టు పార్టీ చేతుల్లో అది ఒక కీలుబొమ్మ. ఆ కాంగ్రెసులో ప్రతిపక్షాలనేవి వుండవు. అయినప్పటికీ, పీపుల్సు కాంగ్రెసు సమావేశం ఆసక్తి గొలిపే సంఘటనగా వుండింది. పరిశీలకులకు చైనాలోని నేటి పరిస్థితుల గూర్చి కావలసినంత సమాచారం లభిస్తున్నది.

గత మాసం జరిగిన సమావేశం ఆ పనే జేసింది. ఆ సమావేశ చర్చలను చదివిన వారికెవరికైనా, రహస్యంగా వుండిన విప్లవ విద్రోహుల చర్యలను గూర్చి కాంగ్రెసు యొక్క ముట్టడి ఆందోళన కలిగించకమానదు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వమును గూర్చి, యిప్పటి వరకు ఎవరేవిధంగా భావించినా, దానికి దేశంపై గట్టి పట్టు గలదనుటలో సందేహం లేదు. విద్రోహుల చర్యలగూర్చి దానికున్న భయం స్పష్టంగా కనుపిస్తున్నది. దీన్నెవరూ కాదనలేరు.

పేరు గొప్ప... పెద్దాస్పత్రి

నెల్లూరు పెద్దాస్పత్రికి స్వంత స్థలమిచ్చి దగ్గరుండి దాన్ని దొడ్డ సుబ్బారెడ్డి కట్టించారు. కానీ ఈ ఆస్పత్రిలో పేదలకు కనీస వైద్య సౌకర్యాలు అందక పోవడం దారుణం. కీలక ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్‌ది కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిది నెల్లూరే. కాని వారిద్దరూ ఈ ఆస్పత్రి అభివృద్ధికి ఇప్పటి వరకు ఏం చేయలేదు. పెద్దాస్పత్రి అంటే ధర్మాస్పత్రి. పేదాసాదాను వారి కర్మకు విడిచి పెడితే ఇక ఆస్పత్రులు, సలహా సంఘాలు, మంత్రులు ఎందుకు? రోశయ్య గారు ఓ మారు నెల్లూరు వచ్చి ఆకస్మిక తనిఖీ చేసి పెద్దాస్పత్రిని బాగు చేస్తే సంతోషిస్తాం.

నెల్లూరు ప్రొఫెసర్ నాగరాజారావు

సర్వేపల్లి ప్రాంతంలో నీటికొరత

చాలాకాలం తర్వాత సర్వేపల్లి రిజర్వాయర్ క్రింద గ్రామాల్లోని పశువులు నీటి కొరతతో అల్లాడి పోతున్నాయి. ఈ సంవత్సరం ఈ ప్రాంతంలో కనీసం ఒక సెంటీమీటరు వర్షం కూడా పడలేదు. రిజర్వాయర్‌లో నీళ్లు మార్చి ఆరునెలలు అయిపోయాయి. పశువులు, గొర్రెలు, రజకులు నీటికి అల్లాడుతుంటే పట్టించుకొన్న వారు లేరు. సోమశిల జలాలు నాలుగు సార్లు నెల్లూరు వరకు పంపి నెల్లూరీయుల

ఓట్లకు ఎసరు

4వ పేజీ కొరవ

15వేల మంది తమను ఓటర్లుగా నమోదు చేసుకోమని దరఖాస్తు చేసుకొన్నా, ముందు చేసిన తప్పుకు జడిసి అధికారులు మళ్లీ పెద్ద తప్పు చేశారు. స్వల్ప వ్యవధిలో ఈ 15వేల మందిని గుర్తించను సిబ్బంది లేరని కలెక్టర్ సింపుల్‌గా చెబుతూ తాను కూడా ఓటు హక్కు కోల్పోయానని బాధ పడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఓటరు లిస్టుకు గత నెలలో దరఖాస్తు చేసుకొన్న 22 మందిని మాత్రమే కొత్త ఓటర్లుగా చేర్చి సరిపెట్టుకొన్నారు. వార్డుల విభజనలోనూ అధికారులు ఎటువంటి తప్పులు చేయలేదని, తప్పంటూ ఏదైనా వుంటే 2001లో చేసిన జనాభా గణన మూలంగానే జరిగి వుంటుందని కలెక్టర్ తేల్చి చెప్పేశారు. ఎస్‌టి, ఎస్‌సి, బిసి జనాభా గణన వివరాలన్నీ ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు అందించినా, అడగాల్సిన సమయంలో అడగక ఇప్పుడేమిటి అడిగేదంటున్నారాయన. ఓటర్ల జాబితాలో తాము బిసిలం కాదని 210 అప్పీల్ చేసుకొంటే వారిని ఓసిలను చేసినట్లు కలెక్టర్ చెబుతున్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు జరిగాయన్న దానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ మరొకటి అవసరం లేదనుకొంటాం.

స్కీమ్‌ల పేరుతో ఐదు లక్షలకు చీటింగ్

నెల్లూరు బట్వాడిపాళెం వాసులను స్కీమ్ నిర్వహణ పేరుతో తమిళనాడుకు చెందిన రమేష్, ఐదు లక్షల రూపాయలు వసూలు చేసుకొని రాత్రికి రాత్రే ఉడాయించాడు. రమేష్ రెండేళ్ల క్రితం బట్వాడిపాళెంలో అద్దె ఇల్లు తీసుకొన్నాడు. శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఒక స్కీమ్‌ను ప్రారంభించి వందలాది మంది సభ్యులను చేర్పించుకొన్నాడు. స్కీమ్ సభ్యులు మొదటి వారం పది రూపాయలు, రెండవ వారం 20, మూడవ వారం 40 రూపాయలు లెక్కన రెట్టింపు మొత్తాలను 36 వారాలు కట్టాలి. కట్టిన డబ్బులకు అదనంగా నిర్వాహకుడు వెయ్యి రూపాయలు వేసి బంగారు నగలు చేయిస్తామని చెప్పి స్కీమ్‌ను నమ్మకంగా నడుపుతూ వారం రోజుల క్రితం విదానా ఎత్తేశాడు. ఇద్దరి వద్ద 25వేలు, 50వేల రూపాయల చీటీలను కూడా రమేష్ పాడుకొన్నట్లు తెలిసింది. ఇతను చేసిన మోసాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయను వెళ్తే ఫిర్యాదు తీసుకోకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక బట్వాడిపాళెం వాసులు లబోదిబోమంటున్నారు.

చవితి చందాల పీడ

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని దబాయించి చందాలు వసూలు చేయడం నగరంలో ఎక్కువయ్యింది. చవితిని పురస్కరించుకొని ప్రతి సెంటర్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఆనవాయితీ. ఇప్పుడు ప్రతి సెంటర్‌లో రెండు, మూడు గ్రూపులు విగ్రహాలు పెడతామని అంగళ్ల మీద, ఇళ్ల మీద చందాల కోసం పడి పీడిస్తున్నారు. వ్యాపార వర్గాలు వంద, రెండు వందలిస్తే తీసుకోవడం లేదు. 516, వెయ్యి రూపాయలు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారు. ఇళ్ల వద్ద 116 రూపాయలకు తక్కువ కాకూడదని దబాయించి అడుగుతున్నారు. నగరంలో ఇప్పుడిప్పుడే పుంజుకొంటున్న వెంగళరావునగర్, వేదాయపాళెం, పద్మావతి స్కూల్ సెంటర్, వెంకటేశ్వరపురం, కోటమిట్ట ప్రాంతాల్లో రౌడీ గ్యాంగులు ఈ చందాలను వసూలు చేస్తున్నారు. చందాలకే పరిమితం గాక వ్యాపారుల వద్ద నుంచి ప్రసాదాలకు బియ్యం, వంటనూనె, చిల్లర సామాన్లు వసూలు చేస్తున్నారు. చందాల వసూలులో ఎక్కువ భాగం యువకులు మద్యానికే ఖర్చు పెట్టేస్తున్నారు. వేల రూపాయలు వసూలు చేసి అంతిమంగా చిన్న చిన్న విగ్రహాలు పెట్టి వినాయక చవితిని కావించేసేట్లున్నారు. దౌర్జన్యంగా చందాలు వసూలు చేసే వారిని పోలీసులు నియంత్రించడం మానెయ్యడంతో వీటి కోసం ఆకతాయి గుంపుల పీడ ఎక్కువయ్యింది.



నెల్లూరు పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో వుద్యోగి అలిశా రామచంద్రమూర్తి కుమార్తె సౌజన్య, సంజీవ్‌ల వివాహం ఆగష్టు 28తేది త్యాగరాజ కళ్యాణ మండపంలో జరిగింది.

అన్నిప్రముఖ కంపెనీల మందులు లభించును
వివేకా మెడికల్స్
పాగతోట, నెల్లూరు
ఫోన్: 2327691

ఎన్నికల గంట

4వ పేజీ కొరవ

మత ప్రాతిపదికన ఓట్లు అడగకూడదు. ప్రార్థనా స్థలాల్లో ప్రచారం చేపట్టకూడదు. రోడ్డు మార్జిన్లు, టెలిఫోన్, విద్యుత్ స్తంభాలపై బ్యానర్లు కట్టకూడదు. ఒకవేళ కట్టినా ఎన్నికల అధికారులు విప్పించి చేస్తారు. బహిరంగ సభల నిర్వహణకు, మైకు ప్రదారానికి పోలీసు అనుమతి ముందే తీసుకోవాలి. కార్పొరేటర్ 50వేలు, కౌన్సిలర్ 30వేల రూపాయలకు మించి ఎన్నికల ప్రదారానికి ఖర్చు పెట్టకూడదు. నెల్లూరులో పోలింగ్ నిర్వహణకు కావలి, గూడూరు నుంచి సిబ్బంది, ఇక్కడకు నెల్లూరు నుంచి సిబ్బంది వెళ్తారు. కార్పొరేటర్‌గా జనరల్ వార్డుల్లో పోటీచేసే వ్యక్తి రెండు వేలు, రిజర్వు వార్డుల్లో పోటీచేసే వారు వెయ్యి రూపాయలు ధరావత్తుగా కట్టాలి. మునిసిపాలిటీలో అయితే ఈ మొత్తం 500, 250 రూపాయలుగా వుంటుంది. ఔత్సాహికులు ఇక ఎన్నికల రంగంలో దిగడమే ఆలస్యం.

సింహపురి

4వ పేజీ కొరవ

44వ డివిజన్ ఓటర్ల లిస్టులను పరిశీలిస్తుండగా నాగేశ్వరరావు అక్కడకు చేరుకొని ఆయనతో ఘర్షణ పడ్డాడు. ఈ విషయమై సందానిబాష మూడవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి జోక్యంతో కేసు నమోదు చేయని విషయాన్ని ఫిర్యాదులో ప్రాశారు. నాగేశ్వరరావు వ్యతిరేక వర్గంలో తిరుగుతున్న యువకులను బెదిరిస్తున్న వైనాన్ని ఈ ఫిర్యాదులో వివరించారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లున్న వారు ఎన్నికల్లో పోటీ చేయను అనర్హులు. రౌడీషీటర్ల పోటీ విషయమై ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయక పోవడంతో అస్పష్టత నెలకొంది. రౌడీషీటర్ల పోటీ విషయమై తన వద్ద సరైన సమాచారం లేదని, ఎన్నికల కమిషన్‌ను వివరణ అడుగుతానని జిల్లా కలెక్టర్ రవిచంద్ర చెప్పారు.

బెల్ట్‌బార్‌ల జోరు

4వ పేజీ కొరవ

అయ్యే వంటలను రైతులు పండిస్తే మార్కెటింగ్‌కు తాను సహకరిస్తానన్నారు. మాజీ వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆర్ లక్ష్మణమూర్తి, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రావు, సామంతు సుబ్బారెడ్డి, బెజవాడ ఓబులరెడ్డి, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, సింహపురి రైతు పత్రిక నిర్వాహకుడు వేమారెడ్డి నిరంజన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జీవన సౌందర్యం

9వ పేజీ కొరవ

పేరును నిలబెట్టుకునేందుకు మంచి పాత్రలు వచ్చినప్పుడే ఇక్కడ నటిస్తున్నా అని సన్నాయి నొక్కులకు పోతోంది రంభ. అయితే 'శ్రీరామచంద్రులు'లో ఆమె చేసింది వ్యాంప్ పాత్రేననీ, ఒకప్పుడు టాప్ హీరోల సరసన నటించి, గ్లామర్ తారగా తన పేరును సార్థకం చేసుకున్న రంభ ఇప్పుడు అంతగా పేరులేని నటులతో నటించాల్సి రావడం ఆమె ప్రాభవం తగ్గిపోయిందనడానికి నిదర్శనమని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి రంభ ఏం జవాబు చెబుతుందో మరి?

చెంప పగులగొట్టిన ఇషాడియోల్

తన పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఒక యువకుడిని హీరోయిన్ ఇషాడియోల్ చెంప పగులగొట్టిన విషయం బాలీవుడ్‌లో చర్చనీయాంశమయ్యింది. ఈ మధ్య పూణేలోని ఇ-స్క్వేర్ మల్టీప్లెక్స్ థియేటర్‌లో 'దస్' సినిమా ప్రీమియర్ షో జరిగింది. ఈ షోకు సినిమాలో నటించిన వారంతా హాజరయ్యారు. సందట్లో సడేమియాగా ఒక పోకిరి ఇషాను నొక్కరాని చోట నొక్కేశాడు. వెంటనే 'ఫటా'మని సౌండ్ వినిపించింది. పోకిరి ఐదడుగుల దూరంలో ఎగిరి పడ్డాడు. మళ్లీ కనబడితే ఒట్టు. ఈ సంగతి



ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి రఘువంశ ప్రసాద్‌ను కలసిన జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్.

తెలిసి బాలీవుడ్ జనాలు వామ్మో.. ఆడ ఫైటర్ అంటూ గుండెల మీద చేతులేసుకున్నారు. ఇంతకూ ఆమెకు అంత బలమెక్కడ నుంచి వచ్చిందనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఇషా తండ్రి ధర్మేంద్ర మారుటి అన్న సన్నీడియోల్ మంచి బాడీ బిల్డర్లు. వారికి తగ్గట్టుగా ఇషా కూడా జిమ్‌లో ట్రైనింగ్ తీసుకుంటోంది. ఆమె ఒకేసారి ముగ్గురు మగాళ్లని కొట్టగలదట. ఎక్కడ కొట్టాలో ఆమెకు బాగా తెలుసని కితాబిచ్చాడు ఆమెకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిస్తున్న సత్యా.

నటిస్తాననే అవకాశం

రీమిక్స్ ఆల్బమ్స్‌తో దీపల్‌షా ఎంత పాపులర్ అయ్యిందో మనకు తెలుసు. ఇవాళ ఆమె మహేష్‌భట్ నిర్మిస్తున్న 'కలియుగ్'లో నటిస్తూ మరోసారి వార్తల్లో నిలిచింది. పోర్నోగ్రఫీకి వ్యతిరేకంగా రూపొందుతున్న ఆమె నటిస్తున్న ఈ సినిమాకు మొదట 'బ్లూ ఫిలిం' అనే పేరు పెట్టి, తాజాగా 'కలియుగ్'గా మార్చారు. ఎక్స్‌పోజింగ్‌కు వెనుకాడని తత్వం వల్లే ఈ సినిమాలోని పాత్ర దీపల్‌కు వచ్చిందని బాలీవుడ్‌లో జోరుగా ప్రచారమవుతోంది. అయితే కేవలం ఎక్స్‌పోజింగ్ వల్లగాక తాను నటించగలననే నమ్మకం వల్లే మహేష్‌భట్ ఆ సినిమాకు ఎంచుకున్నాడని దీపల్ చెబుతోంది. నేనొప్పుకుంటా, కలియుగ్‌లో కొద్దిగా ఎక్స్‌పోజ్ చేశానని, పోర్నోగ్రఫీకి వ్యతిరేకంగా సమాజానికి ఒక బలమైన సందేశాన్ని ఆ సినిమా ఇస్తుంది. ఎక్స్‌పోజింగ్‌కు నేను సిద్ధమనే అభిప్రాయంతో ఆ పాత్ర నాకు వచ్చిందని అనుకోను. మహేష్‌భట్ క్యాంపెపుడూ కొత్త టాలెంట్‌ను ప్రోత్సహిస్తుంటుంది. అందులో భాగంగానే ఆ పాత్ర నాకు వచ్చిందనుకుంటున్నా స్వయంగా మహేష్ ఫోన్ చేసి ఆ పాత్రను నాకు ఆఫర్ చేసేసరికి నా చెవుల్ని నేను నమ్మలేక పోయా. వెంటనే ఒప్పేసుకున్నా అంటోందామె. వీడియో ఆల్బమ్స్‌కు స్వస్తి చెప్పి ఇక సినిమాల్లో కొనసాగాలనే ఆమె నిర్ణయించుకుంది.

స్నేహ నిషా

9వ పేజీ కొరవ

ప్రపంచాన్ని గమనించడం ద్వారానే అని వివరించారు. బయటకు వెళ్లినప్పుడు బైక్స్ మీద వెళ్లే కుర్రాళ్లనీ, పబ్స్‌కు వెళ్లినప్పుడు అక్కడికి వచ్చే యూత్‌ని, వారి స్టైల్‌ను పరిశీలిస్తుంటాను. అలాగే బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లో ట్రెండ్‌ను ఫాలో అవుతుంటాను. మన తెలుగు సినిమాల్లోని ఫ్యాషన్స్‌ని కూడా చూస్తుంటాను. కొన్ని ఫ్యాషన్స్ కొంత మంది మీద ఎలివేట్ కావు. అవి మనకు ఉపయోగపడవచ్చు. ఆ దిశలో కూడా నా ఆలోచనలు వుంటాయి. వీటన్నింటితో పాటు మ్యాగజైన్స్, ఇంటర్నెట్‌లో ఫ్యాషన్ సైట్లు కూడా తనకు ఉపయోగపడుతుంటాయన్నారు.

రజనీ

9వ పేజీ కొరవ

వార్త విన్న రజనీ సంతోషానికి హద్దులే లేవు. ఆయన అందరికీ స్వీట్లు పంచుతూ తాను తాతయ్యనయ్యానని చెప్పుకొంటున్నట్టు. పాతికేళ్లకు పైగా దక్షిణాదిన తిరుగులేని కథానాయకుడుగా కోట్లాది ప్రజల హృదయాలను గెలుస్తున్న తమ ఆరాధ్య నటుడు త్వరలో తాతయ్య అవుతున్నాడంటే ఆయన అభిమానులకు నమ్మశక్యం కావడం లేదు.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

పోతుంది. అక్కడ రాజకీయవేత్త, అతని కుమారుడి అమానుష చర్యలు, ప్రజా వ్యతిరేక విధానాలను చూసిన అర్జున వెంటనే బీహార్‌కు రమ్మని సురేంద్రకు ఫోను చేస్తుంది. సురేంద్ర వజ్రాల హారం దొంగలించిన వారిని పట్టుకొని, వారి నుంచి హారం తీసుకొని బీహార్ పోతాడు. అక్కడ తన వివాహం రాజకీయవేత్త కుమారుడితో ఏర్పాటవుతున్నదని తెలుసుకున్న అర్జున, తాను సురేంద్రను ప్రేమిస్తున్నానని చెప్తుంది. సురేంద్ర ఉప్పొంగి పోతాడు. పొంగిన ఆవేశంతో బీహార్ రాజకీయవేత్త, అతని కుమారుడి దుర్మార్గాలను ఎదిరించి వారిని హతమారుస్తాడు. ఆంధ్రుడు, బీహార్‌కు చేసిన సహాయాన్ని గుర్తించిన అక్కడి ప్రజలు అతన్ని వేనోళ్ల కొనియాడుతారు.

చిత్రం టైటిల్‌లోనే ఆంధ్రుడు మొనగాడని మనకు అర్థమవుతుంది. కాని ఆ ఆంధ్రుడి పాత్రను వైవిధ్యంగా చిత్రీకరించలేకపోయాడు దర్శకుడు. ఆ పాత్ర చాలా సన్నివేశాల్లో పేలవంగా కన్పిస్తుంది. ఆ పాత్రను పోషించిన గోపీచంద్ తన నటనాశక్తితో కొంతవరకు ఆ పాత్రను ప్రేక్షకుల దృష్టికి తీసుక రాగలిగాడు. కథ, కథనాలలో ఏ రకమైన కొత్తదనం లేదు. ఎస్పీ ఇంట్లో వజ్రాల హారం దొంగతనం కావడం, ఎస్‌ఐని దొంగగా భావించి అర్జున అతన్ని పిస్టల్‌తో కాల్చటం, చివరన హారం దొరకటం ఇవన్నీ కృత్రిమంగా వున్నాయి. కొత్త ముఖం గౌరి చక్కగా నటించింది. సునీల్ కామెడీ పండలేదు. కల్యాణి మాలిక్ సంగీతం పర్వాలేదు. ఆంధ్రుడి పరువు తీసింది ఈ చిత్రం.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-2316351
e-mail: svsmarriagelinks@yahoo.com

Registered : RN 1156 / 57

No. PMG / VJ / 9 - 8 / 03

కాంగ్రెస్ - టీఆర్ఎస్‌ల మధ్య మళ్లీ జగడం

తెలంగాణా నినాదం ఇక తెరమరుగు అని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేసిన ప్రకటన టీఆర్ఎస్ పార్టీకి, కాంగ్రెస్‌కు మధ్య వున్న స్నేహ బంధాన్ని పూర్తిగా తెగతెంపులు చేసే పరిస్థితులు



కన్పిస్తున్నాయి. రాజశేఖరరెడ్డి గారు ఏ ఉద్దేశంతో ఆ వ్యాఖ్య చేసినా, టీఆర్ఎస్ అగ్రనేత కెసిఆర్ మాత్రం దాన్ని తమను పొమ్మనకుండా పొగపెట్టడం క్రిందనే పరిగడిస్తున్నారు. మునిసిపల్ ఎన్నికల పొత్తు చర్చలు ప్రారంభం కావడానికి ఒకటి రెండు రోజులు ముందు ముఖ్యమంత్రి తమను ఇంతగా ఇరకాటంలో పెట్టే ప్రకటన చేయడం ఒక పథకం ప్రకారం జరిగిందే అన్న అభిప్రాయం కెసిఆర్‌లో కన్పిస్తున్నది. అందువల్లనే ఆయన ఆగమేఘాల మీద తన ఎమ్మెల్యేలందరినీ ఢిల్లీకి రప్పించి, సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్‌ల దగ్గర పంచాయతీ పెట్టించాలని చూశాడు. అయితే ఇప్పటికే టిఆర్ఎస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో విసిగి పోయి వున్న కాంగ్రెస్ అగ్రనేతలు దానికి సుముఖంగా స్పందించడం లేదు. సోనియాగాంధీ తాను చెప్పింది వినడం తప్ప, సమాధానం చెప్పక పోవడం కెసిఆర్‌కు పుండు మీద కారం రాచినట్లైంది. నక్సలైట్ల విషయంలో అయితే ప్రధాన మంత్రి వారి ప్రతిపాదలన్నిటినీ తిరస్కరించారు. తమ మాట ఢిల్లీలో చలామణి కావడం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజెప్పే ఈ తిరస్కారం తర్వాత కేంద్ర ప్రభుత్వంలో తాము మంత్రులుగా కొనసాగడం అర్థరహితమే కాక, ఆత్మహత్యా సాదృశ్యం అవుతుందన్న అభిప్రాయానికి వచ్చేస్తున్నారు టిఆర్ఎస్ నేతలు.

> **తెలంగాణా వివాదం తెరమరుగని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను టిఆర్ఎస్ నేత కెసిఆర్ తమను పొమ్మనకుండా పొగ బెట్టడం క్రిందనే పరిగణిస్తున్నారు. మునిసిపల్ ఎన్నికల పొత్తు చర్చలు ప్రారంభం కావడానికి ఒకటి, రెండు రోజుల ముందు ఈ విధంగా చెప్పడం ఇరకాటంలో పెట్టేయడమన్న అభిప్రాయానికి వచ్చారాయన.**

అయితే ఎమ్మెల్యే స్థాయిలో మాత్రం కెసిఆర్ దూకుడుకు తగిన మద్దతు లభించడం లేదు. కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకోవడానికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధంగా లేరు. మంత్రి పదవులు వదులుకోవలసి రావడమే వారికి ప్రాణం మీదకు వచ్చినంత బాధగా వుంది. అయితే ఆ పదవీ పరిత్యాగం వల్ల నక్సలైట్ల నుంచి బెదరింపులు, వత్తిడి తగ్గడంతో గుడ్డిలో మెల్ల అన్నట్లు సరిపెట్టుకున్నారు. కేంద్రంలో కూడా మంత్రి పదవులు వదులుకుంటే ఇక రాష్ట్రంలో తమకు చీపురు పుల్ల విలువ కూడా వుండక పోవచ్చునన్నది వారి భయం. అంత కంటే ముఖ్యంగా మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా పోటీ చేయడం వారికి ఎంతమాత్రం ఇష్టం లేదు. ఒంటరి పోరు సలిపితే అధికంగా నష్టపోయేది తామేనన్న భయం వారిలో వుంది.



గూడూరులో జనం మధ్య చంద్రబాబు నాయుడు

టిఆర్ఎస్‌కు 26 మంది ఎమ్మెల్యేలు వున్నప్పటికీ, మునిసిపల్ ప్రాంతాలలో గెలిచిన వారు ఐదుగురుకంటే ఎక్కువ లేరు. వరంగల్, సదాశివపేట, సిద్ధిపేట, వికారాబాద్, సంగారెడ్డి మునిసిపాలిటీలలో మాత్రమే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. తెలంగాణా ప్రాంతంలోని తతిమా మునిసిపాలిటీ ప్రాంతాలన్నీ కాంగ్రెస్, తెలుగుదేశం, వామపక్షాల ఆధిపత్యంలో వున్నాయి. ఒంటరిగా పోటీ చేస్తే తమ ప్రాతినిధ్యం లేని మునిసిపాలిటీలలో కొన్ని కూడా చేజిక్కించుకునే అవకాశం లేదు. అంత స్థాయిలో ఓటమి ఎదురైతే టిఆర్ఎస్ పని అయిపోయిందని; ప్రజలు టిఆర్ఎస్‌ను తిరస్కరించారని ప్రచారం జరుగుతుంది. దానివల్ల పార్టీ వునికికే ప్రమాదం రావచ్చు.

అయితే రాజశేఖరరెడ్డి గారు టిఆర్ఎస్‌తో పొత్తుకు ఎంతమాత్రం సుముఖంగా లేరు. అసెంబ్లీ ఎన్నికలలో వారికి స్థాయికి మించినన్ని స్థానాలు ఇచ్చి నెత్తిన తెచ్చి పెట్టుకున్నామని; ఇప్పుడు మరొక సారి ఆ తప్పు జరగకూడదని ఆయన పట్టుదలతో వున్నారు. టిఆర్ఎస్‌ను పొత్తు నుంచి ప్రక్కకు తప్పించి, ఎన్నికలు జరిపిస్తే వారి స్థానం ఏమిటో ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు తెలియజేసే అవకాశం వస్తుందని; దానివల్ల వారి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు శాశ్వతంగా తెరవడుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అందువల్ల తప్పు తమది అనే అభిప్రాయం కల్గకుండా పొత్తు చర్చలు విఫలం చేయమని పిసిసి అధ్యక్షుడు కె కేశవరావును కోరినట్లు చెప్తున్నారు. ఆ సంక్లిష్ట కార్యక్రమం నిర్వహించడం ఎట్లా అని మథన పడుతున్నారు కేశవరావు గారు. అందువల్లనే కాబోలు, తెలంగాణా ప్రాంతంలో తమకు స్పష్టంగా ఎన్ని ఛేర్మన్ స్థానాలు, మేయర్ పదవులు ఇస్తారో చెప్పమని అడిగితే – ఛేర్మన్ కోటా గురించి ఇప్పుడెందుకు, ముందుగా కౌన్సిలర్ల విషయం స్థానికంగా మాట్లాడుకోండి అని చెప్పారట ఆయన. అయితే కౌన్సిలర్ల కోసం స్థానికంగా చర్చలు మొదలు పెట్టినప్పుడు ఆయా ఎమ్మెల్యేలు మీకు ఛేర్మన్ సీటు ఖాయం కాలేదు కాబట్టి, మెజారిటీ సంఖ్యలో కౌన్సిలర్లు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారట. కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి అన్నట్లుగా సాగుతున్న ఈ నాటకంలోని ఆంతర్యం టిఆర్ఎస్ నేతలకు బాగానే అర్థం అవుతున్నది.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు చర్చలు జరిపినప్పుడు అప్పటి పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్, జి వెంకటస్వామి వంటి వారు టిఆర్ఎస్ పట్ల సానుభూతితో వుండినారు. అందువల్ల 42 స్థానాలు తమకు కేటాయించుకోగలిగారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో వారి పట్ల సుముఖత చూపే వారు ఒక్కరు కూడా లేరు. దానితో దిక్కులేని పక్షుల వలె నిలబడి పోవలసి వస్తున్నది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి తెలంగాణా నినాదం మరుగునపడి పోయిందన్న ప్రకటన చేశాడు. దాని అర్థం సుస్పష్టం. మీతో మాకు పని లేదు అన్న సంకేతం కోసం ఆ ప్రకటన చేసి వుండవచ్చు.


అయితే ఈ ప్రకటన పట్ల ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు బాగా కోపగించుకుంటున్నట్లు తెలుస్తున్నది. రాజశేఖరరెడ్డి చీటికి మాటికి సమయా సందర్భాలు లేకుండా వివాదాలు రేకెత్తించి, తమ నెత్తిన రుద్దుతున్నారన్న ఆగ్రహం ఢిల్లీ పెద్దలలో కన్పిస్తున్నది. రాజశేఖరరెడ్డి ప్రకటనను ఆధారం చేసుకుని టిఆర్ఎస్ నేతలు తతిమా మిత్రపక్షాలలో సృష్టిస్తున్న గందరగోళం కేంద్ర ప్రభుత్వాన్నే ఇబ్బంది పెడుతున్నదని వారు బాధ పడుతున్నారు. తమకీ చీకాకులు తెచ్చి పెట్టడం రాజశేఖరరెడ్డికి అలవాటై పోయిందని విసుక్కుంటున్నారు.



ఎఐసిసి ఆంధ్ర వ్యవహారాల పర్యవేక్షకుడు దిగ్విజయ్ సింగ్ బహిరంగంగానే వైఎస్‌ను సున్నితమైన చీవాట్లు పెట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలో రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం మంచి సాంప్రదాయం కాదని హితవు చెప్పాడు. అహ్మద్ పటేల్ కూడా వైఎస్ తీరుపై తీవ్ర అభ్యంతరం చెప్పినట్లు తెలిసింది. కనీసపాటి సంయమనం పాటించడం చేతకాని వారు ముఖ్యమంత్రి పదవికే అనర్హుడు అని వ్యాఖ్యానించారట ఆయన. భవిష్యత్‌లో ఢిల్లీలో వైఎస్ ఎదుర్కోనున్న విపత్కర పరిస్థితులకు ఇదొక సూచన కావచ్చు.

జిమ్మిక్కైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పోగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354

ఉత్తరక్రియలు



జననం:15-06-1929 మరణం:23-08-2005

స్వయంకృషితో అభివృద్ధిలోకి వచ్చి, ఎల్లవేళలా మా ఉన్నతిని కాంక్షించి, మమతానురాగాలకు మారుపేరుగా నిలచిన ప్రేమమయుడు, మా యింటి ఇలవేల్పు, **మా తండ్రి శ్రీ గోతం రమణారెడ్డి** గారు.

స్వస్తిశ్రీ చాంద్రమాన పార్థివ నామ సంవత్సర శ్రావణ బహుళ పంచమి మంగళవారం రాత్రి 11-25 గం॥లకు స్వర్గస్తులు అయినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

కార్యస్థలము:

ప్లాట్ నెం.1150, రోడ్డు నెం.57,
జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033.
ఫోన్ నెం.040-23548107, 23547721.
సెల్ : 98497 25245

పెద్దకర్మ:

తేది : 8-9-2005 గురువారం
మా స్వగృహము నందు జరుగును.
కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భార్య

జి.ఆదిశేషమ్మ

కుమారులు

జి.నరేందర్‌రెడ్డి, జి.విజయక్రిష్ణారెడ్డి, జి.అమర్‌నాథ్‌రెడ్డి